Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 175 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 18-07-2025 పేజీలు :12 వెల :2/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## సిఎంను కోర్టుకు లాగుతా



హైదరాబాద్: మీడియా తో చిట్‌చాట్ పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి త నపై అసత్య ఆరోపణలు చేశారని బి ఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పే ర్కొన్నారు. ఢిల్లీలో సిఎం చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించా రు. రేవంత్ రెడ్డి మీడియా చిచ్ చాట్ పే రుతో తన పైన, ఇతరుల పైన విషయం చిమ్మడం ఇది మొదటిసారి కాదు అని, కేవలం ముఖ్యమంత్రి కార్యాలయానికి గౌరవం ఇచ్చి ఇప్పటివరకు సంయమ నం పాటించానని చెప్పారు. తప్పుడు ఆ రోపణలకు మూ ల్యం చెల్లించుకోక త ప్పదు అని.. సిఎం క్షమాపణ చెప్పకపో తే పర్యవసానాలు ఎ దుర్కోవాల్సి ఉం టుందని హెచ్చరించా రు. డ్రగ్స్ కేసులో తనపై విచారణ జరుగుతుందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకి ఆధారం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై

మిగతా 2లో

## జనం దృష్టి మళ్లించడానికే కెటిఆర్‌పై ఆరోపణలు



హైదరాబాద్: బనకచర్ల పైన నగ్నంగా దొరికిపోయిన సిఎం రేవంత్‌రెడ్డి, విషయాన్ని పక్కదారి పట్టించేందుకు తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ఎజెండాలో ఉన్నదని ఎపి మంత్రి చెబితే, రేవంత్ రెడ్డి ఏమో బనకచర్ల అసలు చర్చకు రాలేదని అం టున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి చీకటి బాగోతం కప్పిపుచ్చుకునేందుకు బజారులోని చెత్త అంతా మీడియా ముందు ఉంచారని అన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం హరీశ్‌రావు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మా ట్లాడారు. ఈ సందర్భంగా కెటిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కెటిఆర్ సవాల్ విసిరితే చర్చకు రాని రేవంత్‌రెడ్డి

మిగతా 2లో

# కెసిఆర్ కుటుంబానికి కడుపునిండా విషం

హైదరాబాద్ : మాజీ సిఎంకెసిఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి రాష్ట్రప్రభుత్వానికి తగిన సూ చనలు ఇవ్వాలని, ఆయన ఇచ్చిన సూచనలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చే శారు. సమస్యల పరిష్కారానికి పిలిచినప్పుడు కేం ద్రం వద్దకు వెళ్లకుండా కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు వె ళ్లాలా? అని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌కు వెళితే స మస్యలెలా పరిష్కారమవుతాయని సీఎం ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి హస్తిన పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.ఈ సందర్భం గా కెటిఆర్, బిఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కెసిఆర్, జగన్ ఇద్దరు సిఎంలు కలిసినపుడు తప్పు కానపుడు తాను చంద్రబాబు నాయుడును కలిస్తే తప్పెలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షనేతగా కెసిఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చని, రాష్ట్రం కోసం కెసిఆర్ పని చేస్తానంటే ఎవ రూ అడ్డుకోరన్నారు.

- కేంద్రం పిలిచినప్పుడు ఢిల్లీకి వెళ్లకుండా కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా? ఫామ్‌హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారమవుతాయా?
- కెటిఆర్‌ది గంజాయి బ్యాచ్ ఆయన మిత్రుడు దుబాయిలో డ్రగ్స్ తీసుకొని చనిపోయాడు కెటిఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్..
- రాష్ట్రపతికి పంపిన బిల్లు ఒక్కటి కాదు లోకేశ్‌ను కెటిఆర్ రహస్యంగా ఎందుకు కలిశారు?
- ఇడి కేసులు నమోదు చేసినా కెటిఆర్, కవితను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి



సొంత వివాదాలతోనే కెసిఆర్ కుటుంబానికి సరిపోతోందని, కెటిఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవట్లేదని విమర్శించారు. కెటిఆర్ బిఆర్ఎస్‌కు వర్కింగ్ ప్రెసిడెంటా స్లీపింగ్ ప్రెసిడెంటో అర్థం కావడంలేదన్నారు. తాను చర్చిస్తానంటోంది ప్రతిపక్షనేత కెసిఆర్‌తో మాత్రమేనని, కెటిఆర్‌తో కాదని వెల్లడించారు. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను ఆయన కుమారుడు, మాజీ మంత్రి కెటిఆర్ అడుగుతున్నారని, కెటిఆర్ కోరికను కెసిఆర్ ఒప్పుకోవడం లేదని సిఎం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లాగా తాము ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేయలేదని, చేయబోమని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కెసిఆర్ హయాంలో ఏం జరిగిందో వారి కుటుంబసభ్యులే బయటికి వచ్చి చెబుతున్నారని, తన సొంత ప్రయోజనాల కోసం కాకుండా తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఢిల్లీకి వెళ్తున్నానని సిఎం చెప్పుకొచ్చారు.

**కెటిఆర్‌ది గంజాయి బ్యాచ్ :** దుబాయిలో కెటిఆర్ స్నేహితుడు కేదార్ డ్రగ్స్ తీసుకుని

మిగతా 2లో



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతు భవిష్యత్తుకు భరోసా

- ఆయిల్ ఫామ్ సాగుతో తెలంగాణ పచ్చబడాలి
- రైతుల ఆదాయం పెరగాలి.. ఆనందంగా ఉండాలి..
- నర్మెటలో ఆగష్టు 15న ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి
- మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: ఆయిల్ ఫామ్ సాగుతో రైతు భవిష్యత్తుకు భరోసా ఉంటుందని, ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ పచ్చబడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వర్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ శివారులోని ఏనుగు రామారావు వ్యవసాయ క్షేత్రంలో 50 ఎకరాల్లో "మేగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్" కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభించి.. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల ప్రసంగించారు. తొలుత ఆయిల్ ఫామ్ సాగు చేసి ఆదాయం పొందుతున్న రైతులతో ముఖాముఖి నిర్వహించి..

మిగతా 2లో



## బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే.. బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

- గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు
- బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ : తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం

మిగతా 2లో

## 21 నుంచి పార్లమెంట్ వర్షకాల సమావేశాలు

- నెల రోజుల పాటు లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు
- కీలకమైన ఎనిమిది బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్ర
- పలు అంశాలపై ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు రెడీ
- పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్‌పై హాట్ హాట్ చర్చ



న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశాలు ఆగస్టు 21వరకు జరగనున్నాయి. వాస్తవానికి ఈ సమావేశాలు ఆగస్టు 12వ తేదీ వరకే నిర్వహించాలని అనుకున్నారు. కానీ, తర్వాత ఆగస్టు 21వ తేదీ వరకు పొడిగించారు. ఈసారి సమావేశాలు హాట్ హాట్‌గా సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంట్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ అంశాలను ప్రతిపక్షాలు కీలకంగా ప్రస్తావించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కానీ, అందుకు

మిగతా 2లో

## బలోచ్ రెబల్స్ దాడికి 27 మంది పాక్ సైనికుల మృతి



గత రెండు రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్టు బలోచ్ లిబరేషన్ ఆర్మీ ( బిఎల్ఏ )వెల్లడించింది.బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్ లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్షంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు చేసుకుంది. మరో ఘటనలో క్వెట్టా లోని హజార్‌గంజ్ లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు

మిగతా 2లో

## 150 దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు : ట్రంప్

- ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న ట్రంప్ తాజాగా మరోసారి సంచలన నిర్ణయం
- 150కిపైగా దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు విధించనున్నట్లు వెల్లడి ఈ మేరకు బుధవారం వైట్ హౌస్‌లో విలేకరులతో చెప్పిన ట్రంప్

2లో



## కాళేశ్వరం కుంభకోణం..

### కోట్లలో అవినీతి, వెలుగులోకి అక్రమ ఆస్తులు



హైదరాబాద్, జులై 17 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (KLIP)లో అవినీతి ఆరోపణలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల తో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా, సుమారు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు బయటపడ్డాయి. వీటిలో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ప్లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం ఉన్నాయి. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా విచారణను ముమ్మరం చేసింది. ఈ ప్రాజెక్టులో పనిచేసిన ఇతర ఇంజనీర్లపై కూడా ఈడీ దృష్టి సారించింది. మురళీధర్ రావు కొడుకు

మిగతా 2లో

సత్యమేవ జయతే



# కెసిఆర్ కుటుంబానికి కడుపునిండా విషం

సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తమ ప్రభుత్వం తెప్పించిందని చెప్పారు. కెటిఆర్ గంజాయి బ్యాచ్ అని, అతని చుట్టూ ఉండేవాళ్లు డ్రగ్స్ తీసుకుంటారని ఆరోపించారు. కేదార్‌తో కలిసి కెటిఆర్ దుబాయిలో డ్రగ్స్ తీసుకున్నారని, డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించారని, కేదార్ మరణంపై పూర్తి నివేదిక ఉందన్నారు. మద్యంలో కాక్‌టెయిల్ విన్నామని, డ్రగ్స్‌లో కాక్‌టెయిల్ వినలేదని అది ఇప్పుడే వింటున్నామని తెలిపారు. అవసరమైనప్పుడు కేదార్ మరణ కారణాల రిపోర్టు బయటపెడతామన్నారు.

కేదార్ మరణ కారణాల రిపోర్టు అసెంబ్లీలో పెట్టడానికి సిద్ధమేనని, గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది తాను కాదని, ఛాలెంజ్ చేయడం కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కెటిఆర్‌కు అలవాటే అని ఎద్దేవా చేశారు. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తి కావన్నారు. హైదరాబాద్‌లో ఎపి మంత్రి లోకేశ్‌ను కేటీఆర్ చీకట్లో మూడు సార్లు ఎందుకు కలిశారని సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆయన ఎందుకు కలిశారో సమాధానం చెప్పాలన్నారు.

**కేసుల విచారణలో పురోగతి ఏదీ :** హైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్ విచారణ జరుగుతోందని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారని, ప్రభాకర్‌రావుని రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసిందని, రాష్ట్ర దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించాలని కోరారు.

రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులు ఈడి తీసుకుందని, రాష్ట్రం నుంచి తీసుకున్న కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఈడి కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కిషన్‌రెడ్డి చెప్పాలని కోరారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ విచారణ వేగవంతంగా సాగుతోందని, విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్‌లో అరెస్టు అవుతారని సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షనేతల ఫోన్లను తాము ట్యాపింగ్ చేయడంలేని, చేయబోమని అన్నారు. ఈడీ కేసులు నమోదు చేసినా కెటిఆర్, కవితను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

**కిషన్‌రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధం :** తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని, ప్రణాళికతో ముందుకు రావాలని సూచనలు చేశారు. కిషన్‌రెడ్డితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**పరిష్కరించలేని అంశాలపై మళ్లీ చర్చిస్తాం :** ముఖ్యమంత్రుల భేటీలో మూడు అంశాలు పరిష్కారానికి వచ్చాయని రేవంత్ రెడ్డి తెలిపారు. బనకచర్ల సహా అన్ని అంశాలపై అధ్యయన కమిటీని వేశామని, కమిటీ పరిష్కరించలేని అంశాలపై అవసరమైతే ముఖ్యమంత్రులం మళ్లీ చర్చిస్తామని చెప్పారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధించాలనే ప్రతిపాదన కేంద్రం వద్ద ఉందని అన్నారు.

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో రద్దు చేస్తారా :** బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై తమకో వ్యూహం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2018లో కెసిఆర్ పంచాయితీ రాజ్ చట్టంలో మార్పులు చేశారని, 50శాతం రిజర్వేషన్లు వద్దని చట్టంలో మార్పులు చేశారని, 2014 ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారని వివరించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చామన్నారు. ఆర్డినెన్సుపై అవగాహన లేకుండా చాలామంది మాట్లాడుతున్నారని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయని, ముస్లింలకు బిసి ఇ గ్రూపులో రిజర్వేషన్లు ఉన్నాయని, బిజెపి రాష్ట్రాల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని గుర్తు చేశారు. గుజరాత్, యూపి, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ బిజెపి నేతలకు దమ్ముంటే గుజరాత్, యూపి, మహారాష్ట్రలో అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్లను తీసివేసి తెలంగాణను తీసేయమని అడగాలని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ తప్పక అమలు చేస్తామని, సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేస్తామని పునరుద్ఘాటించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతు భవిష్యత్తుకు భరోసా

రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతు ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలన్నారు. వర్షాలు ఉన్నా లేకున్నా, ఎండలు కొట్టినా కొట్టకున్న ఆయిల్ ఫామ్ సాగులో ఏలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఒక ఎకరం వరి పొలానికి సరిపడే నీటితో.. 5 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతరుపంటలు వేస్తే ఆదాయం సమకూరుతుందని వివరించారు.

ఆయిల్ ఫామ్ సాగులో ఖమ్మం తర్వాత సిద్దిపేట జిల్లాలోనే అత్యధిక సాగు జరుగుతుందని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వంలో 12 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేవిధంగా టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. ఆగష్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రం నుంచి ఫ్యాక్టరీ వరకు దూరాన్ని లెక్కించి ట్రాన్స్‌పోర్టు కిరాయిని సైతం ప్రభుత్వమే చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఇతర దేశాల నుంచి వచ్చే ఆయిల్ ఉత్పత్తుల మీద సుంకం తగ్గించారని, దాని ప్రభావంతో రూ.2 వేలు ఆదాయం ప్రస్తుతం రైతుకు తగ్గిందని చెప్పారు.

ఇదేవిషయంపై దక్షిణ భారత మంత్రులను తీసుకొని ప్రధాని నరేంద్రమోడిని కలుస్తానని, రూ.25 వేలు క్వింటాల్‌కు ఇస్తే.. దేశానికి సరిపడా ఫామ్ ఆయిల్ ఉత్పత్తి చేస్తామని ప్రధానికి చెప్పనున్నట్లు మంత్రి నాగేశ్వర్‌రావు వివరించారు. త్వరలో హుస్నాబాద్ నియోజకవర్గంలో రిఫైన్డ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆయిల్ ఫామ్ కటింగ్‌పై శిక్షణ ఇవ్వాలని, కటింగ్ చేసే వారి జీతం కలెక్టర్ జీతం కంటే ఎక్కువ ఉంటుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆదాయం పెరగాలని, ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. వ్యవసాయంలో రైతులు నెంబర్ వన్‌గా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరీమా అగర్వా, ఎఎంసి చైర్‌పర్సన్ బోయిని నిర్మల, వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి తదితరులున్నారు.

**ఆయిల్ ఫామ్ సాగులో హుస్నాబాద్ ఆదర్శం కావాలి: మంత్రి పొన్నం**

ఆయిల్ ఫామ్ సాగులో హుస్నాబాద్ నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఆయిల్ ఫామ్ సాగులో ఏలాంటి బెడద ఉండదని, అకాల వర్షాలకు నష్టం వాటిల్లదని తెలిపారు. 10 ఎకరాలు కలిగిన రైతు కనీసం 5 ఎకరాల్లో ఆయిల్ ఫామ్‌ను సాగు చేయాలని సూచించారు.

ఇటీవల గుజరాత్ వెళ్లినప్పుడు అమూల్ పాల ఉత్పత్తి ఫ్యాక్టరీని సందర్శించానని, మన దేశంలో పాల ఉత్పత్తిని పెంచడానికి వర్గీస్ కురియన్ కీలకపాత్ర పోషించడాని గుర్తు చేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగులో పెంచడానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కీలకంగా వ్యవహరిస్తున్నారని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

మంత్రి తుమ్మల 30 సంవత్సరాల నుంచి ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని అపార అనుభవం ఉందని, ఆయిల్ ఫామ్ సాగులో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారని కొనియాడారు. మన దేశంలో ఆయిల్ ఫామ్ సాగు తక్కువ చేస్తుండటంతో.. ఆయిల్ ఉత్పత్తులు భారీ ఎత్తున దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు. రైతులు వరి సాగుతో పాటు, ఆయిల్ ఫామ్ సాగు వైపు మారాలని పిలుపునిచ్చారు. ఇక హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక గుంట భూమి కూడా బీడు ఉండద్దని రైతులకు సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా నీరు ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం కుంభకోణం..



అభిషేక్ రావు నడిపే కంపెనీలలో అక్రమంగా సంపాదించిన డబ్బును పెట్టుబడులుగా మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే, ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ చేతిలో అరెస్టయ్యారు. ఆయన తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చుల వెనుక ఆర్థిక వనరులను గుర్తించేందుకు ఈడీ లోతైన విచారణ చేపట్టింది. మాజీ ఇంజనీర్-ఇన్-చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ఏసీబీ సోదాల్లో ఆయనకు చెందిన విలాసవంతమైన విల్లాలు, భూములు, బంగారు ఆభరణాలు, బ్యాంక్ డిపాజిట్లు బయటపడ్డాయి. నూనె శ్రీధర్‌కు సంబంధించి 13 ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ప్లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టుబడులు గుర్తించారు. ఈ అక్రమ లావాదేవీలపై ఈడీ, ఏసీబీ నుంచి వివరాలు సేకరించి విచారణను తీవ్రతరం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా పేరొందినప్పటికీ, నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు, డిజైన్ లోపాలు ఆరోపణలకు దారితీశాయి. మేడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడంతో నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగింది.

# జనం దృష్టి మళ్లించడానికే కెటిఆర్‌పై ఆరోపణలు

డ్రగ్స్, గంజాయి అంటూ మోకాళుకు బోడి గుండుకు ముడి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి లాగా కెటిఆర్ బ్యాగులు మొయ్యలేదని, ఆయన విదేశాలలో ఉన్నత చదువుకుని తెలంగాణ ప్రతిష్టను జాతీయ, అంతర్జాతీయ వేదికలలో నిలబెట్టారని తెలిపారు. కానీ రేవంత్‌రెడ్డి కెటిఆర్‌ను తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరో దుబాయిలో చనిపోతే తమకేం సంబంధం..? అని ప్రశ్నించారు. సిఎం చుట్టూ ఉన్నవారు బ్యాగులు మోసేవారని, పరిపాలన అంటే బ్యాగులు మోసుడు కాదు అని పేర్కొన్నారు. సిఎం రేవంత్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో లేదా కమాండ్ కంట్రోల్ బిల్డింగ్‌లోనే పాలన చేస్తున్నావని విమర్శించారు. రోజూ ప్రజలను కలుస్తా అని చెప్పిన రేవంత్‌రెడ్డి సచివాలయానికి ఎందుకు పోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి బానిస మనస్తత్వం పోవడంలేదని హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుకు కోపం వస్తుందని రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనడం లేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని, ముఖ్యమంత్రి అయిన తరువాత జై తెలంగాణ అంటాడేమో అనుకున్నామని అన్నారు. కర్ణాటక సిఎం జై కర్ణాటక, మహారాష్ట్ర సిఎం జై మహారాష్ట్ర అని అంటున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ జై హింద్ అంటున్నారని చెప్పారు. తెలంగాణకు వచ్చినప్పుడు మల్లికార్జున్ ఖర్గే కూడా జై తెలంగాణ అన్నారని, కానీ రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అనడం లేదని విమర్శించారు.

**ఏం చేసినా కెసిఆర్‌కు ఉన్న ఇమేజ్ రేవంత్ రెడ్డికి రాదు**

సిఎం రేవంత్‌రెడ్డి లైయింగ్ సింద్రోమ్ అనే వ్యాధితో బాధ పడుతున్నారని హరీష్‌రావు విమర్శించారు. ఢిల్లీ పర్యటనకి సంబంధించి ఒక రోజు ముందు ఎపికి షాక్ అని లీక్‌లు ఇచ్చి, మధ్యాహ్నం కల్లా బనకచర్ల ప్రాజెక్టు ఎజెండాలో ఉంటే పోయేది లేదు అని చెప్పి, రాత్రి కల్లా పరుగు పరుగున ఢిల్లీకి పోయారని తెలిపారు. నీటి ఒప్పందాల గురించి సిఎం రేవంత్ రెడ్డికి తెలియదని విమర్శించారు. నీటి వినియోగానికి, నీటి పంపకానికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడితే రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడాలని హితవు పలికారు. ఏం చేసినా కెసిఆర్‌కు ఉన్న ఇమేజ్ రేవంత్ రెడ్డికి రాదు అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి తన ఎత్తు గురించి మాట్లాడతారని, కానీ ఆయన ఏం చేసినా తన అంత ఎత్తు పెరగడని ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే అసెంబ్లీ పెట్టి తమ మైక్ కట్ చెయ్యకుండా నిజాయితీగా అన్ని అంశాలపైన చర్చించేందుకు బిఆర్‌ఎస్ సిద్ధం అంటూ సవాల్ విసిరారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి అండగా ఉంటున్నారని ఆరోపించారు. కెటిఆర్‌పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించాలని, లేదంటే కెటిఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోకేశ్‌కు కెటిఆర్ అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నారు.. ఈ రాష్ట్రంలో అర్ధరాత్రి పూట గోడలు దూకే అలవాటు రేవంత్ రెడ్డికే ఉందని విమర్శించారు. తమ చుట్టూ సిఎం నిఘా పెట్టారని, బిఆర్‌ఎస్ నేతల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తమ వెనుక ఇంటెలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారని తెలిపారు. తాత్కాలిక నీటి ఒప్పందంలో భాగంగా కృష్ణా జలాల్లో ట్రిబ్యునల్ సెక్షన్ 3 సాధించారని చెప్పారు.

# రోజూ గుప్పెడు నలుపు రంగు కిస్మిస్‌లను నీటిలో నానబెట్టి తినాలి.. ఎందుకంటే..?

కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి.

వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి. కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

**రక్తహీనత సమస్యకు..** నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి.

నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

**ఎముకల ఆరోగ్యానికి..** నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించుకుంటుంది.

దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఉండే రెస్వెరెట్రాల్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# 21 నుంచి పార్లమెంట్ వర్షకాల సమావేశాలు

అధికార పార్టీ నిరాకరిచింది. ఇక.. బీహార్ ఎన్నికల ముందు ఈసీ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌పై కూడా సభలో కాంగ్రెస్ లేవనెత్తే అవకాశం ఉంది.

**ఎనిమిది బిల్లులు, కీలక చర్చలు..**

ఈ సమావేశాల్లో ఎనిమిది బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం కసరత్తు చేస్తోంది. ఆదాయపు పన్ను సంస్కరణ, క్రీడా పాలన, భూ వారసత్వ సంరక్షణతో సహా 8 బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు కోసం ప్రభుత్వం ఉభయ సభల ఆమోదాన్ని కోరనుంది. ఫిబ్రవరి 13, 2025న రాష్ట్రపతి జారీ చేసిన ప్రకటన ద్వారా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. అంతేకాకుండా.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లులు ప్రవేశపెట్టే చాన్సుంది. కాగా, అధికార-ప్రతిపక్షాలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచిస్తున్నాయి. ప్రతిపక్షాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు అధికార పార్టీ సిద్ధపడుతోంది.

# బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే.. బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు: కవిత

కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదని... కానీ రేవంత్ రెడ్డి దాన్ని తమ విజయంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంతా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# 150 దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు: ట్రంప్

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 150కిపైగా దేశాలపై 10 లేదా 15 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయా దేశాలకు సుంకాల రేట్లు తెలియజేస్తూ లేఖలు పంపనున్నట్లు వెల్లడించారు. 150కిపైగా దేశాలకు నోటీసులు పంపించనున్నామని, అందులోనే సుంకం రేటు పేర్కొంటామని చెప్పారు. ఈ దేశాలన్నింటికీ ఒకే విధంగా సుంకాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. అవన్నీ పెద్ద దేశాలు కాదని, తమతో అంతగా వ్యాపారం చేయవని పేర్కొన్నారు. ఈ సుంకాలు 10 లేదా 15 శాతం ఉంటే అవకాశం ఉందని చెప్పారు.

"మేము 150 కి పైగా దేశాలకు చెల్లింపు నోటీసు పంపబోతున్నాము. చెల్లింపు నోటీసు సుంకం రేటు ఏమిటో తెలియజేస్తుంది. ఆ లేఖలను అందుకునే వాణిజ్య భాగస్వాములు. పెద్ద దేశాలు కావు. వారు అంత వ్యాపారం చేయరు" అని ట్రంప్ బుధవారం వైట్ హౌస్‌లో విలేకరులతో అన్నారు.

రియల్ అమెరికాస్ వాయిస్ బ్రాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ రేటు బహుశా 10 లేదా 15 శాతం ఉంటుందని, తాము ఇంకా నిర్ణయించలేదని అన్నారు.

# సతి చేతిలో పతి హత్య..




**నెల్లూరు :** ప్రియుడి మోజులో పడి భర్తలను హత్య చేస్తున్న భార్యల కథనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒకచోట భర్తలు హత్యకు గురవుతున్నారు. తాజాగా నెల్లూరు జిల్లా రాపూరులో ప్రియుడితో కలిసి భర్తను అతి దారుణంగా హత్య చేసింది భార్య. రాపూరు దళితవాడకు చెందిన శీనయ్య కు రెండేళ్ళ క్రితం రాపూరు సమీపంలోని పంగలి గ్రామానికి చెందిన దనమ్మ తో వివాహం జరిగింది. అయితే దనమ్మ పెళ్లికి ముందు అదే గ్రామానికి చెందిన యువకున్ని ప్రేమించింది. దీంతో వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతోంది.

శీనయ్య తో పెళ్లి అయిన తర్వాత కూడా దనమ్మ ఆ యువకుడితో తన సంబంధాన్ని కొనసాగిస్తూ వస్తుంది. అయితే ఇటీవల ఈ విషయమై భార్యభర్తల మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విషయాన్ని తన ప్రియుడికి చెప్పడంతో తమ సంబంధానికి అడ్డుగా ఉన్న శీనయ్యను అడ్డు తొలగించుకోవాలని భావించారు. దీంతో రాత్రి శీనయ్య గాఢ నిద్రలో ఉన్న సమయంలో ప్రియుడితో కలిసి గొంతుకు వైరు బిగించి హత్య చేశారు. కాగా, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపగా, దనమ్మను శీనయ్య బంధువులు చితకబాది పోలీసులకు అప్పగించారు.

# సిఎంను కోర్టుకు లాగుతా

ఏ మైనా కేసు నమోదు అ యిందా.. కనీ సం అణువంత రుజువైన ఉ న్నదా..? అని ప్రశ్నించారు. సిఎంకి ద మ్ముంటే దొంగ చాటుగా చేసిన వ్యాఖ్యల పై ఆ ధారాలు బయటపెట్టాలనీ సవాలు విసిరారు. లేకుంటే తాను చేసింది చౌకబా రు, చిల్లర వ్యాఖ్యలు అని ఒప్పుకోవాల ని అన్నారు. హైదరాబాదులో తనతో ముఖాముఖి చర్చకు వచ్చే దమ్ము లేక ఢిల్లీ వరకు ప్రయాణం చేసి మరి రే వం త్ రెడ్డి తనపై బురద జల్లుతున్నారని ఆ రోపించారు. కేవలం చట్టం పరిధి నుం చి న్యాయస్థానాల పరిధి నుంచి తప్పించుకోవడానికే సిఎం చిట్ చాట్‌ల పేరు తో దొంగచాటు మాటలు మాట్లాడుతున్నారని ఆ రోపించారు. వీటన్నింటినీ ఇకపై సహించేది లేదని తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా అని వెల్లడించారు.

**బిఆర్‌ఎస్ కార్యకర్తల అరెస్టులో పోలీసుల వైఖరిపై కెటిఆర్ ఆగ్రహం**

బిఆర్‌ఎస్ కార్యకర్తల అరెస్టులో పోలీసుల వైఖరిపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ బాసుల ఆదేశాల మేరకు అమాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి, అరెస్టులు చేసి జైళ్లను పంపుతున్నారని డిజిపిని ఉద్దేశిస్తూ ఆరోపించారు. పాలన అతిక్రమణలు, భయానక పరిమాణాలు ప్రజలు గమినస్తున్నారని చెప్పారు. ప్రభుత్వంలో ఎవరూ శాశ్వతంగా ఉండబోరని గుర్తుంచుకోవాలని సూచించారు. తమ రోజు వచ్చినప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని చెప్పారు. న్యాయ వ్యవస్థపై తమకు పూర్తిగా నమ్మకం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు.

# బలోచ్ రెబల్స్ దాడికి 27 మంది పాక్ సైనికుల మృతి

సైనికులను హతమార్చినట్టు బీఎల్‌ఏ వెల్లడించింది. మంగళవారం కలాత్ లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఐదుగురు సైనికులను హత్య చేసినట్టు బీఎల్‌ఏ ప్రకటించింది.

వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్టు చెప్పింది. సమీపం లోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్షంగా చేసుకోవడంతో ఆ కాన్వాయ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్టు వచ్చిన వార్తలను ఖండించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. మొత్తం 700 మందికి పైగా చనిపోయారు.

## గడ్డం లింగస్వామి కి వరించిన బంగారు పతకం



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ తెలంగాణ విశ్వవిద్యాలయం, ద్వితీయ స్నాతకోత్సవం, సందర్భంగా అందులో భాగంగా పీజీ తెలుగు విభాగంలో తెలంగాణ యూనివర్సిటీ, టాపర్ గా గడ్డం లింగస్వామి నిలిచినందుకు,గాను ముఖ్య అతిథి సి ఎస్ ఐ ఆర్ మాజీ డైరెక్టర్ చంద్ర శేఖర్,రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ,చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. వారు మాట్లాడుతూ.. చిత్తశుద్ధితో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. మా అమ్మ నాన్న రెక్కల కష్టమే నా విజయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య యాదగిరి రావు, వైస్ ప్రిన్సిపాల్, హెచ్ఓడి లక్ష్మణ చక్రవర్తి, రిజిస్ట్రార్ ప్రో.యాదగిరి, ఆచార్యులు డా, కనకయ్య, డా, లావణ్య, పూర్వ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లి,బిడ్డ క్షేమం



సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామానికి చెందిన రెడ్డి లవలోక అనే గర్భిణి 108 అంబులెన్స్ లో ప్రసవించింది. గురువారం ఉదయం లవలోకకు పురిటనొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న 108 కోటపల్లి సిబ్బంది ఈఎంటీ (%జుమీ% ) షహబాస్ గర్భిణిని కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా పురిటినొప్పులు తీవ్రమయ్యాయి. వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ షహబాష్, పైలట్ ఫరీద్‌ను 108 మంచిర్యాల జిల్లా అధికారి సంపత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ అభినందించారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు - ఎస్సై రాహుల్



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి కేసులు నమోదైతే మంచి భవిష్యత్తును కోల్పోతారని ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని, ర్యాగింగ్ వల్ల అమాయక విద్యార్థులు మానసిక శోభకు గురై ఆత్మహత్య పాల్పడితే కేసుల్లో ఇరుక్కుని తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని వివరించారు. ఈ సందర్భంగా చట్టరిత్యా విధించే శిక్షలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ అధికారి క్యాతం సంతోష్ రెడ్డి, ఆధ్యాపకులు సరిత, హమీద్, మోహన్, రవీందర్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి సింగరేణి కార్మికులు, పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ గార్డెన్‌లో సీపీఐ జిల్లా నాలుగో మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తప్పుపట్టారు.

మోదీ అమిత్ షాలు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను, మావోయిస్టులను హతమారుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు శంకర్, జిల్లా నాయకులు సదానందం, గౌతం, గోవర్ధన్, కనకరాజు, మోహన్, స్వామి, వైవి రావు, వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడమాసం బోనాల పండుగ సందర్బంగా శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ టూరిజం మరియు సంస్కృతిక శాఖ సలహాదారులు: దరువు అంజన్న



సత్యమేవ జయతే, జూలై 17, కుత్బుల్లాపూర్ ప్రతినిధి: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం మల్లారెడ్డి నగర్ - 1 లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా బోనాల జాతరకు మల్లారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు వై. పద్మగిరి, ప్రధాన కార్యదర్శి, డి సికిందర్ రావు, ఆహ్వానం మేరకు గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి నగర్ కాలనీ ఆలయ కమిటీ సభ్యులు ఎన్ ఓంకార్ రెడ్డి, సి. శివరాజ్, హనుమంత్ రెడ్డి, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్ రెడ్డి, తెలంగాణ సాయి, ఏ వి రావు, రమేష్, నారాయణ్ణయుడు, రవిచంద్ర, పెంటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## 75 కోట్లతో గడిసింగాపూర్ రంగారెడ్డిపల్లి డబల్ రోడ్డు పనులను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే. టి.రామ్మోహన్



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. .. దోమ మండలం దాదాపూర్ గ్రామంలో గడిసింగాపూర్ రంగారెడ్డి పల్లి డబల్ రోడ్డు పనులను పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో కలిసి ప్రారంభించారు.లి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ ఆర్ ఆర్ గారు మాట్లాడుతూ...గతంలో 2014లో ఎమ్మెల్యే ఉన్నపుడు సింగిల్ రోడ్డు ను ఇప్పుడు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది.ఇప్పుడు రూ.75 కోట్లతో డబుల్ రోడ్డు పనులను గడిసింగాపూర్ నుండి రంగారెడ్డి పల్లి వరకు డబుల్ రోడ్డు పనులను ఈ రోజు ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఇదే కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నియోజకవర్గం లో ప్రతి నియోజకవర్గానికి హామ్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయడం జరుగుతుంది అని తెలిపారు.

లి అదేవిధంగా పరిగి నియోజకవర్గానికి ప్రధాన రహదారులు అయినటువంటి పరిగి,షాద్నగర్,వికారాబాద్ రోడ్లను 4 లేన్ల రోడ్లు గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాబోయేకాలంలో ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని తెలిపారు.లి

## విద్యుత్ వైర్లు కింది పడిన పట్టించుకోని.. విద్యుత్ శాఖ అధికారులు..







సత్యమేవ జయతే/హత్నూర:తీగలు గాలిలో రైతుల ప్రాణాలు అరచేలో అన్న చందంగా విద్యుత్ శాఖ అధికారుల పని తీరుపై రైతులు మండిపడుతున్నారు,

విద్యుత్ వైర్లు కిందికి పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదంగా ఉన్న విద్యుత్ వైర్లకు మరమ్మతు చేయాలని అనేక సార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని గోవింద్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన రైతులు బేగారి నరసయ్య ముత్తయ్య, లచ్చయ్య, లింగమయ్య , అరిగే నర్సింలు, మొద్దులమల్లయ్య, మాదారం శేఖర్, సున్నాపు సత్యయ్య, ఎరుకలి యాదయ్య, పొలాలలో విద్యుత్ వైర్లు ఉన్నాయి, స్తంభాల మధ్య దూరం ఎక్కువ ఉంది, దీంతో వైర్ చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. ఆ రైతు పొలాల సాగుకు వైర్లు ఇబ్బందిగా ఉండడంతో కర్రల సహాయంతో వైర్లను ఉంచారు. గాలులు వీచినప్పుడు మూడు వైర్లు ఒక దానికి ఒకటి షార్ట్ సర్క్యూట్ సంభవించి వైర్లు తెగి పడుతున్నాయని, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడి మోటర్లు కాలిపోవడం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. వైర్లు పొలంలో పడి రైతుల ప్రాణాలు పోతే తప్ప స్పందించరా. అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని. అవసరం ఉన్నచోట అదనంగా స్తంభాలు పాతాలని రైతులు కోరుతున్నారు.

## మధ్య మానేరు ప్రాజెక్టు ద్వారా కుడి కాలువకు నీటి విడుదల



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : సాగునీటి కోసం మధ్య మానేరు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేయాలని పలు గ్రామాల రైతులు గురువారం ధర్నా చేశారు. మండలంలోని పొత్తూరు బానే మానేరు బ్రిడ్జిపై పలు గ్రామాల రైతులు సాగునీరు విడుదల చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాకాలంలో సరైన వర్షాలు లేక వేసిన నారుమడులు సైతం వెండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని, అందుకే మాధ్యమానేరులో నీరు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమంటూ రైతులకు వెన్నుపోటు పొడుస్తోందని వాపోయారు. మధ్య మానేరు ప్రాజెక్టులోకి కాళేశ్వరం జలాలను విడుదల చేసి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలని రైతుల కోరారు. రైతులకు మద్దతుగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పాల్గొని మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించకపోతే వారికి అండగా ఉండి సాగునీరు ఇచ్చేవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పొత్తూర్, వల్లంపట్ల, కందికట్కూరు, వంతడుపుల, కిష్టారావు పల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


## మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు

## కాలుష్యరహిత సమాజాన్నిఅందించాలి..

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్నిఅందించాలని నిజామాబద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూచించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ అర్బన్ పార్కులో గురవారం 76వ వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు, ఫారెస్ట్ అధికారులు, ఎమ్మెల్యే అర్బన్ పార్క్ లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు. మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకమని, అటువంటి పర్యావరణం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు.

2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషధ మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని, భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలంటే కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎఫ్వో సుధాకర్, ఎఫ్ఆర్ఓ సంజయ్, రవిమోహన్, రాధిక, గ్రీన్ జనార్ధన్, బీజేపీ నాయకులు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాడ లేని పెద్దపులి

### - కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

### - స్కూల్ తండా శివారులో పాదముద్రలు

### - ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసిన అధికారులు




సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : ఉమ్మడి జిల్లాలో కలకలం రేపిన పెద్దపులి జాడ ఇంకా దొరకలేదు. ఐదు రోజులుగా గాలిస్తున్నా ఫలితం కానరాలేదు. రామారెడ్డి మండలం రెడ్డిపేట్ స్కూల్ తండాలో పెద్దపులి దాడి చేసి ఆవును చంపేసిన సంగతి తెలిసిందే. దీంతో దాని ఆచూకీ కోసం అటవీ శాఖ చేపట్టిన సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నది. నాలుగు రేంజ్‌ల పరిధిలో పని చేస్తున్న 28 మంది సిబ్బంది బుధవారం అడవిని జల్లెడ పట్టారు.

ఈ క్రమంలో రామారెడ్డి మండలం రెడ్డిపేట స్కూల్ తండా అటవీ ప్రాంతంలో పెద్దపులి అడుగులు కనిపించాయని మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి దివ్య తెలిపారు. అయితే, ఆ పాద ముద్రలు గతంలోనివా.. లేక తాజావా? అన్నది కనుక్కోవడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. దీన్ని సైంటిఫిక్ ట్రాకర్స్ అధికారులు నిర్ధారణ చేసి చెబుతారని తెలిపారు.

పులి జాడ కోసం అటవీ ప్రాంతంలో పది ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని వివరించారు. గురువారం గాలింపు చర్యలు నిలిపి వేస్తున్నామని, పెద్దపులి స్వేచ్ఛగా సంచరిచండానికి అనుకూలమైన వాతావరణం ఉండడానికే ఈ ప్రయత్నమని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామస్తులు ఎవరూ అడవిలోకి వెళ్లకూడదని అటవీ అధికారులు సూచించారు. అంతరించి పోతున్న పెద్దపులులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత మన అటవీ ప్రాంతంలోకి వచ్చిన పెద్దపులిని సంరక్షించుకోవాల్సి ఉందని తెలిపారు.

## కరుణించని వరుణుడు..

### ఆందోళన చెందుతున్న రైతులు..

### సత్యమేవ జయతే- జడ్చర్ల నియోజకవర్గం,బాలనగర్ మండలం

### గౌతపూర్, తొప్య తండా

### రైతు హన్మయా నాయక్



మహబూబ్ నగర్ జిల్లాలలోలో మే నెలలో ముందస్తు వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సాగుకు సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా జూన్ నెలలో జొన్నలు, కంది, మక్కా చేనులు, పత్తి, సాగు చేశారు సాగు చేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడకపోవడంతో వేసిన పంటలు వాడి పోతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఎండలు కూడా పెరగడంతో మొలచిన మొలకలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక ఎకరాకు 10 వేలు నుండి 20వేల రూపాయల వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలన్నీ ఎండిపోతాయని కావున వ్యవసాయ అధికారులు పొలాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు..

## రామగుండంలో అప్రకటిత కరెంటు

## కోతలు.. ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి




సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో గత మూడు రోజులుగా ట్రాన్స్ కో అధికారులు అప్రకటిత కరెంటు కోతలు విధిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రతీ పావు గంటకోసారి కరెంటు పోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి చెట్ల కింద సేద తీరే దుస్థితి దాపురించింది. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి కూడా కరెంటు కోతలు తప్పడం లేదు.

మాటిమాటికీ కరెంటు సరఫరా నిలిచిపోవడంతో అధికారులు, ఉద్యోగుల విధులకు ఆటంకం కలుగుతోందని వాపోతున్నారు. అసలే వర్షాలు లేక ఇటు వాతావరణంలో మార్పుల కారణంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో క్రమంగా గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతలతో నగర ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా పారిశ్రామిక ప్రాంతంలో కరెంటు కోతలు రోజురోజుకూ పెరుగుతుండటం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో అంధకారం నెలకొంటుంది. బుధ, గురువారాల్లో గంటల కొద్దీ కరెంటు సరఫరాకు విఘాతం కలిగింది. చీటికి మాటికి కరెంటు పోవడంతో ఇదెక్కడి గోస అంటూ ప్రజలు ఉపశమనం కోసం విసనకర్రలు చేత పట్టుకునే పరిస్థితి నెలకొంది. నగరంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు కోతలు ఏ తరహాలో ఉన్నాయో ఆలోచనతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీఏ చెక్ పోస్టుపై ఏసీబీ దాడులు

### - రూ.53 వేల నగదు స్వాధీనం

### - సోదాలు జరుగుతుండగానే

### - మామూళ్లు ఇచ్చిన డ్రైవర్లు!

### - అవాక్కయిన ఏసీబీ అధికారులు



సత్యమేవ జయతే – కామారెడ్డి కామారెడ్డి : కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి శివారులోని పొందుర్తి వద్ద గల ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబీ అధికారులు బుధవారం దాడులు చేశారు. డీఎస్పీ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం వరకు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్ల నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ.53 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికారులు సోదాలు చేస్తున్న సమయంలోనే కొందరు డ్రైవర్లు వచ్చి చెక్‌పాయింట్‌లో డబ్బులు ఇచ్చివెళ్లడం విశేషం. ఆర్టీఏ చెక్‌పాయింట్ వద్దకు వచ్చే అనేక మంది డ్రైవర్లు క్రమం తప్పకుండా నగదు చెల్లిస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. దీర్ఘకాలం నుంచి వ్యవస్థీకృతంగా ఈ వసూళ్ల విధానం కొనసాగుతున్నదని తెలిపారు.

తనిఖీల సమయంలో చెక్ పాయింట్ నుంచి రూ.23 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఏఎంవీఐ సామ్ రిచర్డ్‌సన్ నుంచి లెక్కల్లో చూపని రూ.16 వేలు, అలాగే, ఓ ఫైల్‌లో దాచిన రూ.4 వేలు, ప్రైవేట్ ఏజెంట్ శివకుమార్ వద్ద నుంచి రూ.9 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఆర్టీఏ చెక్ పాయింట్ వద్ద ఐదుగురు ప్రైవేట్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని డ్రైవర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, అందులో నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించినట్లు పేర్కొన్నారు. పూర్తి విచారణ అనంతరం తదుపరి చట్టపరమైన చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు.

– 20 రోజుల వ్యవధిలో రెండు చెక్‌పోస్టులపై..

కామారెడ్డి జిల్లాలో 20 రోజుల వ్యవధిలో రెండు ఆర్టీఏ చెక్‌పోస్టులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారు. గతనెల 26వ తేదీన మద్నూర్ మండలంలోని సలాబత్‌పూర్ చెక్‌పోస్టుపై దాడిచేశారు. అక్కడ ఏఎంవీఐ కవిత, కానిస్టేబుల్ మొయినుద్దీన్ విధులు నిర్వహిస్తుండగా.. అక్రమంగా ఉన్న రూ.90వేలు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా పొందుర్తి చెక్‌పోస్టుపై బుధవారం దాడులు నిర్వహించి రూ.53 వేల నగదును స్వాధీనం చేసుకొని, అక్కడ ఐదుగురు ప్రైవేటు వ్యక్తులు విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. వారిలో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఇదివరకు సలాబత్‌పూర్, నిజామాబాద్ జిల్లాలోని సాలూర చెక్‌పోస్టులపై ఏసీడీ అధికారులు రైడ్ చేసినా.. పొందుర్తి చెక్‌పోస్టు వైపునకు కన్నెత్తి చూడలేదు. ఏసీబీ అధికారులు ఎన్నిసార్లు దాడిచేసినా లంచగొండి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. చెక్‌పోస్టుల వద్ద ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని, లారీ డ్రైవర్ల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.

– నిత్యం లక్షల్లో..

ఆర్టీఏ అధికారులు అక్రమ వసూళ్లు నిత్యం లక్షల్లో ఉంటున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అధికారులు దాడిచేసిన సమయంలోనే వారి వద్ద లెక్క లేని డబ్బు రూ.వేలల్లో లభిస్తున్నది. దీంతో వారికి నిత్యం లక్షల రూపాయలు అక్రమంగా చేకూరుతున్నాయని తెలుస్తున్నది. దాడి చేసిన సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ వసూలు షరామామూలుగా మారింది.

## విద్యార్థులపై వివక్ష చూపిన ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదు

### - ఫీజులు, రీయింబర్స్‌మెంట్లు ఇవ్వకపోతే చదువులు కొనసాగేదెలా?

### - తెలంగాణ విద్యార్థులకు శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలు

### - ఖమ్మంలో ఏఐఎస్ఎఫ్ ధర్నాలో విద్యార్థులు, విద్యార్థి సంఘ నేతలు




సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : విద్యార్థులపై వివక్ష చూపిన ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికీ ఇదే గతి పడుతుందని తేల్చిచెప్పారు. రేవంత్ ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర విద్యార్థులకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు, స్కాలర్‌షిప్పులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'హలో విద్యార్థీ.. చలో కలెక్టరేట్..' పేరిట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ఎదుట బుధవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

తొలుత వీవీ పాలెం బస్టాప్ నుంచి కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీగా వచ్చిన విద్యార్థులు కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. కలెక్టరేట్ గేటు ఎదుట వీరిని పోలీసులు తాళ్లతోనూ, బారికేడ్లతోనూ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో విద్యార్థులంతా అక్కడే కూర్చొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా నాన్ ప్రొఫెషనల్ కోర్సుల ఫీజు రీయింబర్స్‌మెంట్లు, స్కాలర్‌షిప్‌లు రూ.2 వేల కోట్లు, ప్రొఫెషనల్ కోర్సులకు రూ.4 వేల కోట్లు పెండింగ్ ఉన్నాయని గుర్తుచేశారు. బకాయిల కారణంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పలుమార్లు నిరవధిక బంద్ నిర్వహించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని విమర్శించారు. ఫీజులు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ఫీజులు విడుదల చేయని పక్షంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు కష్టమొస్తే అండగా ఉంటాం..

### - బీఆర్ఎస్ పూర్తిస్థాయి మద్దతు ఉంటుంది

### - టీబీజీకేఎస్ నేతలతో భేటీలో 'కేటీఆర్'



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : సింగరేణి బొగ్గు గని కార్మికులకు ఏ కష్టమొచ్చినా అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులతో కేటీఆర్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బీఆర్ఎస్‌కు అనుబంధంగా అనేక కార్యక్రమాలు చేపట్టాలని, ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు, మాజీ మంత్రులను సమన్వయం చేసుకోవాలని చెప్పారు. టీబీజీకేఎస్ కోసం బీఆర్ఎస్ తరఫున ఇన్‌చార్జిగా ఇక నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని తెలిపారు. టీబీజీకేఎస్‌కు పూర్తిస్థాయిలో పార్టీ మద్దతు, సహకారం ఉంటుందన్నారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసినా చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు సహకారం అందిస్తుందన్నారు.

త్వరలోనే సింగరేణి ప్రాంతంలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కేటీఆర్ తెలిపారు. సమావేశంలో టీబీజీకేఎస్ నేతలు మిర్యాల రాజిరెడ్డి, కాపు కృష్ణ, సురేందర్‌రెడ్డి, మాదాసు రామ్మూర్తి, కొమరయ్య, పార్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, బండి రమేశ్, మేడిపల్లి సంపత్, బడితల సమ్మయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ, భద్రత కోసమే షీ టీంలు పని చేస్తున్నాయి.. షీ టీం మెంబర్ స్నేహలత



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : మహిళ రక్షణకు భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నయని షీ టీం మెంబర్ స్నేహలత అన్నారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు, షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీంలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ.. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.

మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా మఫ్టీలో ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.

అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఎకంబరం షీ టీం సభ్యులు మౌనిక, సురేష్ పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



సత్యమేవ జయతే - వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : ఆంధ్రా నుండి తెలంగాణకు గంజాయి తరలిస్తున్న ఇద్దరిని మహబూబాద్ జిల్లా బయ్యారం పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను గార్ల బయ్యారం సీఐ రవికుమార్ గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మంచిర్యాలలోని రాజీవ్ నగర్‌కు చెందిన పర్లపల్లి రాజు, వేల్పుల శాంతి కుమార్, హుజురాబాద్ కు చెందిన రాజు జల్సాలకు అలవాటు పడి ఖర్చులకోసం గంజాయి వ్యాపారం నిర్వహించాలని నిశ్చయించుకున్నారు.

ఈ క్రమంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం సమీపంలో గల గోరాపూర్ లో గంజాయిని తీసుకువచ్చేందుకు రాజు, శాంత కుమార్ వెళ్లారు. గంజాయి ప్యాకెట్లను తీసుకొని ట్రైన్ లో తిరిగి వస్తూ ఉండగా పోలీసులు తనిఖీ చేస్తున్నారనే విషయం పసిగట్టి ఖమ్మం దాటిన అనంతరం గార్ల రైల్వే స్టేషన్లో ఇద్దరు గంజాయి ప్యాకెట్లతో దిగిపోయారు. అనంతరం వాటిని తీసుకొని ఆటోలో బయ్యారం మండలం గంధంపల్లి బస్ స్టాప్ కి చేరుకొని అక్కడి నుండి మహబూబాబాద్ వెళ్లేందుకు బస్టాండ్ వద్ద వెయిట్ చేస్తూ ఉన్నారు.

ఈ క్రమంలో బయ్యారం ఎస్ఐ తిరుపతి వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా లగేజ్ బ్యాగ్ తో ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసులు చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించడంతో గంజాయి తరలిస్తున్నట్లు నేరాన్ని ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుండి 5.385 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని, రెండు మొబై ఫోన్లు సీజ్ చేశామన్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడం పట్ల ప్రతిభ కనబరిచిన ఎస్ఐ తిరుపతి సిబ్బందిని, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కోకేన్, డీఎస్పీ తిరుపతిరావు అభినందించినట్లు తెలిపారు.

## కలెక్టరేట్‌కు వెళ్లకుండా సీడ్ రైతులను అడ్డుకుంటున్న పోలీసులు





సత్యమేవ జయతే - అయిజా అయిజా : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో కలెక్టరేట్‌కు వెళ్లకుండా రైతులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. గురువారం ఉదయం సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతులతో జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ గోడు వెళ్లబోసుకునేందుకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్తున్న అన్నదాతలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాసంఘాల నేతలను గ్రామాల్లోనే అడ్డుకుంటున్నారు. దీంతో పోలీసుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బుధవారం జిల్లా ఐజ మండలం బింగి దొడ్డి గ్రామ స్టేజీ వద్ద సీడ్ రైతులు సుమారు 5 గంటల పాటు ధర్నా చేశారు. దీంతో ఘటనా స్థలానికి వచ్చిన గద్వాల డీఎస్పీ మొగిలయ్య చేరుకొని రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసిన ఫలితం ఫలించలేదు. చివరకు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ.. జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయన్ ఫోన్‌లో సంప్రదించారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతులతో సమావేశం ఏర్పాటుచేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నా విరమించారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌కు వెళ్తున్న రైతులను పోలీసులు అడ్డుకుంటున్నారు.

## రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం





**- ఆవునూరి మధు**

సత్యమేవ జయతే - ఇల్లందు ఇల్లందు : రాష్ట్రంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. గురువారం ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ యార్డులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదాం రైతుల పడుతున్న ఇబ్బందులపై వ్యవసాయ అనుబంధ సంఘం డి.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతులకు యూరియా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇల్లెందు మండల పరిధిలో దాదాపు 34 వేల ఎకరాల్లో మొక్కజొన్న వేస్తారని దానికి సరిపడా యూరియా అందించాలని, మండల పరిధిలో కొమరారం, చల్ల సముద్రంలో ఎరువుల గోడౌన్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎరువులను పూర్తిస్థాయిలో సరఫరా చేయకపోతే రాష్ట్రంలో జరిగే మంత్రుల పర్యటన కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఇల్లెందు పర్యటనకు వస్తున్న ఇద్దరు మంత్రులను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ అనుబంధ వ్యవసాయ సంఘం నాయకులు దుబ్బాకుల ప్రసాద్, ఎట్టి నరసింహారావు పాల్గొన్నారు.

# కడుపుమండి కన్నెర్ర చేసి..



కడుపుమండి కన్నెర్ర చేసి..

- అయిజ మండలం బింగిదొడ్డి వద్ద రైతుల ధర్నా
- ఐదు గంటలపాటు రోడ్డుపై బైఠాయింపు
- సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్ల మోసంపై ఆగ్రహం
- క్రాసింగ్ సమయంలో మాటమార్చడంపై కన్నెర్ర
- ఎకరాకు రూ.60 వేలు ఖర్చు చేశామని ఆవేదన
- పండిన పత్తి విత్తనాలు కొనాలని డిమాండ్
- జిల్లా అధికారుల హామీతో ఆందోళన విరమణ

సత్యమేవ జయతే - అయిజా

అయిజా : సీడ్‌పత్తి రైతులను కంపెనీలు దగా చేస్తున్నాయి. ఆరుగాలం కష్టించి సీడ్‌పత్తి పండించిన రైతన్నలను కంపెనీలు, ఆర్గనైజర్లు నిండా ముంచుతుండడంతో కడుపు మండిన రైతాంగం రోడ్డెక్కారు. ఎకరాకు 150 కేజీల నుంచి 200 కేజీల వరకు పత్తి విత్తనాలనే తీసుకుంటామని కంపెనీలు సూచించడంతో దిక్కుతోచని స్థితిలో సీడ్‌పత్తి పంటను రైతులు తొలగించుకుంటున్నారు. ఎకరాకు రూ. 50 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి ఇప్పుడు పత్తిపంటను తొలగించమంటే లక్షల్లో నష్టపోవాల్సి వస్తుందని కంపెనీలు, ఆర్గనైజర్లను రైతులు ప్రశ్నిస్తున్నారు.

జిల్లాలో 50వేల ఎకరాలకు పైగా సీడ్‌పత్తిని రైతులు సా గు చేశారు. గత ఏడాది వరకు ఎంత పంట పండించినా రైతుల దగ్గర నుంచి కంపెనీలు, ఆర్గనైజర్లు పంటను కొనుగోళ్లు చేసేవారు. ప్రస్తుతం కంపెనీల దగ్గర సీడ్‌పత్తి విత్తనాల నిల్వలు పేరుకు పోయాయనే నెపంతో కంపెనీలు ఎకరాకు కేవలం 150 కేజీల సీడ్‌పత్తి విత్తనాలను తీసుకుంటామని, మిగితా సీడ్‌పత్తి విత్తనాలు తమకు సంబంధంలేని కంపెనీలు రైతులకు స్పష్టం చేస్తున్నారు. గత ఏడా ది ఎకరాకు 6 క్వింటాళ్ల నుంచి 8 క్వింటాళ్ల పత్తి విత్తనాలను రైతులు పండించారు. పండించిన విత్తనాలను కంపెనీలు తీసుకొన్నప్పటికీ నేటి వరకు పూర్తిస్థాయిలో రైతులకు నగదు చెల్లించకపోవడం, ప్రస్తుతం ఎకరాకు 150 కేజీల విత్తనాలను తీసుకుంటామని రైతులకు చెప్పడంతో గత్యంతరం లేక రైతులు సీడ్‌పత్తిని తొలగించుకుంటున్నారు.

ఒక్కో రైతు నాలుగైదు ఎకరాల్లో సీడ్‌పత్తి పంటను సాగు చేయగా, ప్రస్తుతం 2,3 ఎకరాల్లో పం టలను తొలగించుకుంటున్నారు. వానకాలం సీజన్ ప్రారంభంలోనే ఎకరాకు 150 కేజీలను తీసుకుంటామని స్పష్టం చేసి ఉంటే సీడ్‌పత్తి సాగు చేసేటోల్లంకాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు చేసి, క్రాసింగ్‌కు వచ్చే వేళ సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లు చెప్పడటంతో కడుపు మండిన రైతులు రోడ్డెక్కి నిరసనలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా నడిగడ్డలో సీడ్‌పత్తి పం టను సాగు చేస్తున్నామని, ఎన్న డూ లేని విధంగా ఇప్పుడే సీడ్‌పత్తి విత్తనాలపై పేచి పెట్టడం చూస్తుంటే కంపెనీలు రైతులను నట్టేట ముంచేందుకేనని మండిపడ్డారు. సీడ్‌పత్తి పండి ంచే రైతులను కంపెనీలు, ఆర్గనైజర్లు మోసం చేస్తున్నా సర్కారు స్పందించడం లేదని వి మర్శించారు. రైతులను ముంచిన సీడ్‌పత్తి కంపెనీలేమో లక్షల కోట్లు సంపాదించడం, వేల ఎకరాలు, ఆస్తు లు కూడపెడుతున్నాయని, సీడ్‌పత్తి పండించిన రైతులేమో ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు కిక్కురుమనడం లేదని పేర్కొన్నారు.

- ఐదు గంటలు మెరుపు ధర్నా..

సీడ్‌పత్తి కంపెనీలు రైతులకు చేస్తు న్న దగాపై రైతన్నలు కన్నెర్ర జేశారు. అయిజ మండలంలోని బింగిదొడ్డి గ్రామ సమీపంలో అయిజ %-% గద్వాల రోడ్డుపై ఐదు గంటల పా టు ధర్నా చేపట్టారు. కలెక్టర్ వచ్చే వరకు ధర్నాను వరమించేదిలేదని రైతులు స్పష్టం చేశారు. తాసీల్దార్ జ్యోతి, సీఐ టాటాబాబు, ఎస్సై శ్రీనివాసరావు ధర్నాను విరమించాలని కోరినా రైతులు విరమించలేదు. సీడ్‌పత్తి తొలగించిన రైతులకు ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారం అందించడంతోపాటు కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. గత ఏడాది సీడ్‌పత్తి విత్తనాల డబ్బులను వందశాతం చెల్లించాలని కోరారు.

ప్రభుత్వం సీడ్‌పత్తి కంపెనీలతో చర్చించి, ఈ ఏడాది సీడ్‌పత్తి విత్తనాలను మొత్తం తీసుకునేలా చూడాలన్నారు. డీఎస్పీ మొగులయ్య రైతులతో చర్చించి, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో మాట్లాడించడంతో రైతులు శాంతించారు. రైతుల మెరుపు ధర్నాతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి. ఐదు గంటలు రాకపోకలు నిలిచిపోవడంతో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

- బీఆర్ఎస్ శ్రేణుల మద్దతు..

సీడ్‌పత్తి రైతులు చేపట్టిన మెరుపు ధర్నాకు బీఆర్ఎస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంక ట్రాములు, బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, నాగేశ్‌లు రైతుల ధర్నాకు మద్దతు తెలిపారు. ప్రభుత్వ అసమర్థత కారణంగానే కంపెనీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, కంపెనీలపై సర్కారు పర్యవేక్షణ లేకపోవడంతోనే రైతులను నట్టేట ముంచుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. సీడ్‌పత్తి రైతులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## యూరియా కోసం పడిగాపులు.. మళ్లీ పాతరోజులు వచ్చాయంటున్న రైతులు



సత్యమేవ జయతే - మహబుబానగర్ మహబుబానగర్ : ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేస్తున్న రైతన్నలకు ఎరువుల కోసం అగచాట్లు తప్పడంలేదు. గంటలతరబడి లైన్లలో వేచివున్నా యురియా తమకు దొరుకుతుందన్న నమ్మకమూ లేదు. దీంతో తెల్లవారుజాము నుంచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద పడగాపులు ఉంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగుకు అవసరమైన యూరియా కోసం రైతన్నలు నిత్యం మక్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఇలాకాలోనే యూరియా దొరకకపోవడంతో పంట సాగు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కరెంటు కష్టాలతో సతమతమవుతున్న తమకు ఎరువుల కోసం కూడా కార్యాలయం వద్ద పడిగాపులు తీయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. నాయకులు మాత్రం రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప, రైతులకు కావలసిన ఎరువులను అందించడంలో ఘోరంగా విఫలం అయ్యారని ఆరోపిస్తున్నారు. ప్రజా పాలన పేరిట నాయకులు ప్రసంగాలను చేస్తూ మోసపూరితమైన హామీలు ఇస్తున్నారు తప్ప రైతులకు కావలసిన ఎరువులను అందించడంలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని మండిపడుతున్నారు. వరి నాట్లు వేసే సమయంలో ప్రభుత్వం రైతులకు అందించాల్సిన ఎరువులను సకాలంలో అందించకపోవడం వల్ల నాట్లు వేసే సమయం ఆలస్యం అవుతుందని, దీంతో పంట దిగుబడిలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఇలాంటి దుస్థితి రాలేదని, ఎప్పటికప్పుడు ఎరువులు అందడంతో పాటు సకాలంలో మాటలను వేసుకునే వారమని, ప్రస్తుతం కరెంటుతో పాటు, ఎరువులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని రైతన్నలు చెప్పారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులను అభినందించిన యోగితా రాణా



సత్యమేవ జయతే - మహబుబానగర్ మహబుబానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలోని పసుపుల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో గురువారం రాత్రి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా బస చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పలు పాఠ్యాంశాలపై విద్యార్థులను ప్రశ్నించి విద్యార్థుల నుండి సరైన జవాబు రావడం పట్ల విద్యార్థులను అభినందించారు. కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి గురువారం ఉదయం అల్పాహారాన్ని స్వీకరించారు.

అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. పాఠశాల కార్యదర్శి కేజీబీవీలో బస చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. విద్యార్థులు పాఠశాల కార్యదర్శి అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబులు చెప్పడం పట్ల విద్యార్థులను దగ్గర తీసుకొని ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు.

ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, జాయింట్ డైరెక్టర్లు వెంకట నరసమ్మ, మదన్, ఆర్జెడి విజయలక్ష్మి, రాష్ట్ర జిసిడిఓ శిరీష, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జి సి డి ఓ నర్మదా, తాసిల్దార్ రామకోటి, ఎంపీడీవో కొండన్న, ఎంపీ ఓ పావని, పాఠశాల ఎస్ఓ రాజ్యలక్ష్మి, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, ఏ ఎం ఓ విద్యాసాగర్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# సీడ్ పత్తి రైతులకు న్యాయం చేయాలి.. జోగులాంబ

## కలెక్టరేట్ ఎదుట కర్షకుల ధర్నా



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల : సుమారు నాలుగు దశాబ్దాలుగా నడిగడ్డలో రైతులు పత్తి సీడ్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. రైతులకు విత్తనాలు ఇచ్చిన కంపెనీలు , సీడ్ అర్గనైజర్లు కోట్లరూపాయలకు పడగలెత్తారు. కానీ రైతులు మాత్రం పత్తి చేనుకు వాడే మందులు తాగి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కారణం రైతులను విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు కలిసి నిలువు దోపిడి చేస్తున్నారు. ఈ తంతు గత 40 ఏళ్లుగా కొనసాగుతున్నది. వీరి దోపిడీ ఈ మధ్య మరీ ఎక్కువయింది.

రైతులతో కంపెనీలు విత్తనాలు ఇచ్చే సమయంలో చేసుకున్న అగ్రిమెంటును పక్కనపెట్టి పండిన పంటలో 2క్వింటాలు మాత్రమే కొంటామని చెబుతున్నారు. రైతులు పంట వేసి ఇప్పటికే రెండనెలలైంది. మధ్యలో కంపెనీలు మాట మార్చి మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీడ్ పత్తి కంపెనీ దోపిడికి నిరసనగా గురువారం జోగులాంబ కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీతోపాటు పాలమూరు అధ్యయన వేదిక, నడిగడ్డ హక్కుల పోరాట సమితి, బీజేపీ, సీపీఎం పార్టీలు ఈ ధర్నాకు మద్దతు తెలిపాయి. రైతులతో సీడ్ కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ధర ఇచ్చి మొత్తం పంటను కొనేటట్లు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ధర్నాకు మద్దతు ప్రకటించిన నేతలు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# రాజీవ్ యువ వికాసం వికసించెనా..

రాజీవ్ యువ వికాసం వికసించెనా..
- సందిగ్ధంలో లబ్ధిదారులు..
- మండలాల వారీగా దరఖాస్తులు..
- అబ్దుల్లాపూర్ మెట్- 1243
- ఆదిభట్ల మున్సిపాలిటీ- 426
- ఆమనగల్- 725
- ఆమనగల్ మున్సిపాలిటీ- 919
- బడంగ్‌పేట్ అర్బన్- 2464
- బాలాపూర్- 15
- బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ- 948
- చందానగర్ అర్బన్- 1174
- చేవెళ్ల -1394
- చేవెళ్ల మున్సిపాలిటీ-857
- చౌదరి గూడెం-1309
- ఫరూక్ నగర్-2441
- గండిపేట్-4
- హయత్ నగర్ అర్బన్-3443
- ఇబ్రహీంపట్నం-1395
- ఇబ్రహీంపట్నం అర్బన్-789
- జలపల్లి మున్సిపాలిటీ-1760
- కడ్తాల్-1758
- కందుకూర్-2110
- కేశంపేట్-1679
- కొందుర్గు-1112
- కొత్తూరు-548
- కొత్తూరు మున్సిపాలిటీ-333
- ఎల్బీనగర్ అర్బన్-4705
- మాడుగుల-2297
- మహేశ్వరం-1655
- మంచాల-2500
- మణికొండ మున్సిపాలిటీ-320
- మీర్‌పేట్ అర్బన్-1633
- మొయినాబాద్-1017
- మొయినాబాద్ మున్సిపాలిటీ-867
- నందిగామ-964
- నార్సింగి మున్సిపాలిటీ-695
- పెద్ద అంబర్‌పేట్ అర్బన్ 1485
- రాజేంద్రనగర్ అర్బన్ 8514
- సరూర్ నగర్ అర్బన్-4,538
- శేరిలింగంపల్లి-4094
- షాబాద్-1916
- షాద్‌నగర్ మున్సిపాలిటీ-1992
- శంషాబాద్ 1261




- శంషాబాద్ మున్సిపాలిటీ 933
- శంకర్‌పల్లి-1256
- శంకర్‌పల్లి మున్సిపాలిటీ-743
- తలకొండపల్లి-2,133
- తుక్కుగూడ మున్సిపాలిటీ-688
- తుర్కయంజాల్ మున్సిపాలిటీ-1476
- యాచారం- 2261

సత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి : నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల క్రితం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టింది. పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీలకు రూ.50 వేల నుంచి మొదలుకొని రూ.4 లక్షల వరకు వివిధ రకాల యూనిట్ల కొనుగోలుకు బ్యాంకు లింకేజీతో కూడిన రుణాలు అందించాలని నిర్ణయించింది. రూ.50 వేల యూనిట్‌కు 100 శాతం సబ్సిడీ, రూ.2 లక్షల రుణాలకు 80 శాతం సబ్సిడీ, రూ.2లక్షల పైనుంచి రూ.4 లక్షల యూనిట్ల కోసం 70 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రేషన్ కార్డు కలిగిన ప్రతి నిరుపేద కుటుంబంలోని ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించారు.

- రంగారెడ్డి జిల్లాలో 78,789 మంది దరఖాస్తులు..

రాజీవ్ యువ వికాసం పథకానికి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 27,828 యూనిట్లు లక్ష్యం కాగా జిల్లాలో వివిధ వర్గాలకు చెందిన నిరుద్యోగులు 78,789 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే లబ్ధిదారుల ఎంపిక కోసం మండలాల వారీగా రుణ లక్ష్యాలను ఖరారు చేశారు. దీంతోపాటుగా అధికారులు దరఖాస్తుదారులకు సంబంధిత బ్యాంకు సిబ్బందితో కలిసి ఇంటర్వ్యూలు సైతం నిర్వహించారు. దీంతో లబ్ధిదారుల్లో ఆశలు మొదలయ్యాయి. ఇందుకు అనుగుణంగానే ఈ పథకాన్ని గత నెల జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నుంచి ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ నేటికీ పథకం అమలుకు నోచుకోలేదు. నెల రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో దరఖాస్తుదారుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా..? లేదా అని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కాగా పథకం ఎప్పుడు ప్రారంభమవుతుంది. తాము పెట్టుకున్న యూనిట్లు తమకు వస్తాయా అనే ఆశతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 27,828 యూనిట్ల లక్ష్యానికి ఏకంగా 78,789 యూనిట్ల కోసం దరఖాస్తులు రావడంతో మండల స్థాయిలో ఎంపిక చేయాలని అధికారులు నిర్ణయించారు.

- కొలిక్కిరాని జాబితాలు..

రుణాల కోసం వచ్చిన దరఖాస్తుల నుంచి మండల స్థాయిలోనే అర్హుల జాబితాలను సిద్ధం చేయాల్సి ఉంది. జాబితాలను జిల్లా స్థాయికి పంపిస్తే.. అక్కడ బడ్జెట్ అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంది. కానీ మండల లెవెల్ కమిటీలు తుది జాబితాలను పూర్తి చేయడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ కమిటీలో ఎంపీడీవో, మండల స్థాయి డీఆర్‌డీఓ సిబ్బంది, బ్యాంక్ అధికారులు ఉండగా.. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ళ కారణంగానే ఇంకా తుది జాబితాలు సిద్ధం కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో జాబితాలు ఎప్పుడు పూర్తవుతాయి..? మంజూరు పత్రాలు ఎప్పుడు ఇస్తారు అని దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు.

- ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది..

రాజు యువ వికాసం పథకానికి సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని డీఆర్‌డీఏపీడీ శ్రీలత అన్నారు.. ఇంకా తుది జాబితా కూడా పూర్తి కాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇస్తాం. ప్రభుత్వం ఆదేశాను కోసం ఎదురు చూస్తున్నాం%ొ

%- కటింగ్ షాప్ కోసం దరఖాస్తు చేసుకున్న..

రాజీవ్ యు వికాసం పథకంలో కులవృత్తి కావడంతో కటింగ్ షాప్ కోసం దరఖాస్తు చేసుకున్నానని యాచారం మండలం మొండి గౌరెల్లికి చెందిన దేవరకొండ మహేష్ అనే యువకుడు చెప్పారు. జూన్ 2 నుంచి రుణాలు ఇస్తామని చెప్పారు. నేటికీ ఇవ్వలేదు ఎవర్ని అడిగిన వివరాలు చెప్పడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి రుణాలు అందచేయాలన్నారు.

- ప్రభుత్వం హామీకి కట్టుబడి ఉండాలి..

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండి రుణాలు మంజూరు చేయాలి. నిరుద్యోగ యువకులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**- సేకరణ : బత్తుల విక్రమ్, సత్యమేవ జయతే - తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్**

# శివంపేట్ వర్సెస్ నర్సాపూర్.. మంత్రి ముందే రసాభాస



సత్యమేవ జయతే - నర్సాపూర్

నర్సాపూర్ :కాంగ్రెస్ పార్టీలో ఇరు మండలాల కార్యకర్తల పోరు మరోసారి భగ్గుమంది. నువ్వు ముందా.. నేను ముందా.. అనే ధోరణిలో ఒకరిని ఒకరు దూషించుకుంటూ పోటీ పడడం కార్యకర్తల్లో అసహనం కలిగించింది. వివరాలకు వెళితే రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి నర్సాపూర్ రావడం జరిగింది. నర్సాపూర్ వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మార్గంలో స్వాగతం పలకడానికి వేచి ఉన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి రాగానే స్వాగతం పలికే విషయంలో నర్సాపూర్, శివంపేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోటీలు పడ్డారు. నువ్వు ముందా.. నేను ముందా.. అనే ధోరణిలో శాలువాలు కప్పడానికి ఒకరిని తోసుకుంటూ మరి ఒకరు దూకుడు ప్రదర్శించారు.

ఈ సంఘటనలో ఇరు మండలాల కార్యకర్తల మధ్య చిన్నపాటి గొడవ దారి తీసింది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయికి గొడవ రాజుకుంది. మా నర్సాపూర్ మండలంలో మీ పెత్తనం ఏంటని నర్సాపూర్ నాయకులు, ఇది నియోజకవర్గ కేంద్రమని శివంపేట్ నాయకులు ఒకరినొకరు దూషించుకోవడం జరిగింది. మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా మొదటిసారి నర్సాపూర్ వచ్చిన సందర్భంలో కార్యకర్తలు గొడవ పడడం కాంగ్రెస్ కార్యకర్తల్లో అసంతృప్తిని కలిగించింది. గతంలో కూడా ఓ ర్యాలీలో కూడా ఇరు మండలాల కార్యకర్తలు గొడవపడడం జరిగింది. నర్సాపూర్, శివంపేట్ మండలాల కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పచ్చి గడ్డి వేస్తే బగ్గుమంటుందని ఇతర కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారూ. అక్కడున్న పోలీసులు, కాంగ్రెస్ నాయకులు గొడవను సద్దుమణిగించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత పాటించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా స్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు.

ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసీల్దార్ జావహర్‌లాల్ పాల్గొన్నారు.

## నగదు బదిలీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి



సత్యమేవ జయతే - భువనగిరి భువనగిరి : గొర్రెలు, మేకల కొనుగోళ్లలో నగదు బదిలీ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని గ్రొరెల మేకల పెంపకందారుల సంఘం భువనగిరి మండల కార్యదర్శి, గోపాలకృష్ణ సంఘం గ్రామ అధ్యక్షుడు పాక జహంగీర్ యాదవ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో గ్రొరెల కాపరులతో కలిసి జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాయగిరిలోని లింగ బసవ గార్డెన్‌లో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించే మూడవ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని కోరారు.

గత 8 నెలలుగా పశు వైద్యశాలలకు మందుల సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. రెండో విడుత నగదు బదిలీ అమలు చేయాలన్నారు. ప్రమాదాలు, పకృతి వైపరీత్యాలు, రోగాలు, కుక్కల దాడిలో చనిపోయిన గ్రొరెలకు రూ.10 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని, అలాగే కాపారులకు ఉచిత బీమా రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గొర్ల రాములు, పాక యాదయ్య, గొర్ల ఐల్లయ్య, పాక కిష్టయ్య, కొమ్ము భీమయ్య, పాక పర్వతాలు, భూషబోయిన నరేందర్, గొర్ల మహేందర్, పాక శ్రీకాంత్, పాక రాజు పాల్గొన్నారు.

## క్యాంటీన్ మూన్నాళ్ల ముచ్చటేనా.. నెల కాకముందే మూతపడిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్




సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మూన్నాళ్ల ముచ్చట గానే మిగిలిపోయింది. మార్చి చివరి వారంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ చౌరస్తాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను అధికారులు ఆర్భాటంగా ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా తెలంగాణ) ఆధ్వర్యంలో మున్సిపాల్ నిధులతో ఏర్పాటు చేశారు. పాత గోడకు కొత్త సున్నం అన్న చందంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్ట్రీట్ విండర్ కోసం ఏర్పాటుచేసిన కంటైనర్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సిద్ధం చేశారు. దానికి కూడా లక్షలలో నిధులు వెచ్చించారు. అయితే లక్షల రూపాయలు పెట్టి ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నెల రోజులు కాకుండానే మూతపడింది.

మెప్మా మహిళలు నిర్వహించిన క్యాంటీన్‌కి ఆదరణ కరువై ఆదిలోనే హంసపాదు పడ్డట్లు అయింది. ప్రధాన రహదారిపై క్యాంటీన్ ఉన్నప్పటికీ కస్టమర్లు ఎవరూ రాక నిర్వాహకులు నష్టపోయినట్టు తెలిసింది. నెలరోజులు కూడ క్యాంటీన్ సక్రమంగా నడవలేదని స్థానికంగా చర్చజరుగుతున్నది.

- ముందే చెప్పిన మహిళా సంఘాలు

ఆ ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నడవదని మెప్మా బంగాళ మహిళలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి మాటలను పట్టించుకోకుండానే ఏర్పాటు చేశారు. తాము చెప్పింది వినకపోవడంతోటే ఈ పరిణామం చోటు చేస్తుందని మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

- క్యాంటీన్లు సరిగ్గా నడవడం లేదని..

ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ సరిగ్గా నడవడం లేదని పక్కన ఉన్న వీధి వ్యాపారులను మున్సిపల్ అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. గత పదేండ్లుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న కుటుంబాలను రోడ్డున పడేసి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పునరుద్ధరించడానికి అధికారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు బాగా నడుస్తున్నాయని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న మున్సిపల్ అధికారులు క్యాంటీన్ బంద్ కావడం గందరగోళంలో పడ్డారు. క్యాంటిన్‌ను తిరిగి తెరిపించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

- లక్షల రూపాయలు వృథా..

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి మున్సిపల్ అధికారులు లక్షలు విచ్చించారు. ప్రస్తుతం అది నిరుపయోగంగా మారింది. క్యాంటీన్‌ను పునరుద్ధరించాలని చెప్పినప్పటికీ అందుకు మెప్మా మహిళలు సుముఖంగా లేరని తెలుస్తుంది. క్యాంటీన్ గురించి వివరాలను కోరగా కమిషనర్ సరస్వతి స్పందించలేదు. మెప్మా అధికారి శంకర్ మాత్రం మార్చిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం ఏదో కారణం చేత క్యాంటీన్ సరిగా నడవడం లేదన్నారు. ఒక నెల మాత్రమే నడిపించారని స్థానికులు పేర్కొంటున్నారు.

సత్యమేవ జయతే



## కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ శ్రద్ధాంజలి తెలియజేశారు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ దశదిన కర్మ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ మారబోయిన రాజు యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీ బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ హాజరై ఘనంగా నివాళులర్పించారు.

మసీద్ బండ కొండాపూర్ మారబోయిన సంపత్ యాదవ్ ఆకస్మిక మరణం చిన్న వయస్సు లోనే కీర్తిశేషులు కావడం బాధాకరం. బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలతో నివాళులర్పించి సంపత్ యాదవ్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ ఆయన నివసించిన రోజుల్లో చేసిన మంచి పనులను జ్ఞాపకం తెచ్చుకుంటే నివాళులర్పించడం జరిగింది. మారబోయిన సదానంద్ యాదవ్ సంపత్ యాదవ్ రాజు యాదవ్

రవి యాదవ్ అందరూ అభిమానులు మారబోయిన బంధుమిత్ర వర్గం పాల్గొని దశదినకర్మ కార్యక్రమం మారబోయిన సదానంద్ యాదవ్, సందీప్ యాదవ్, మారబోయిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి తెలిపారు.

## ఎ.జే. ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు : తుంగతుర్తి రవి






సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎ.జే. ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు షాప్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా యాజమాన్య సభ్యులను అభినందించిన తుంగతుర్తి రవి గారు మాట్లాడుతూ %-% "ఇది యువత కోసం ఒక మంచి అవకాశంగా నిలుస్తుందని, వారి క్రియేటివిటీకి మార్గం వేయాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ షాప్ యాజమాని అయిన అజయ్ గారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ ల నాయకులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి కార్యక్రమానికి దరఖాస్తులు..



. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..బ్యాంకింగ్, ఆర్థిక సేవలు మరియు బీమా రంగాలలో మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి కార్యక్రమానికి దరఖాస్తులు 18.07.2025 నుండి 18.08.2025 వరకు ఆహ్వానించబడ్డాయి. వికారాబాద్ - 17/జూలై (ప్రెస్ నోట్) జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎస్ రాజేశ్వరి ఒక ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ (%ట+మీజడజజజ%) కింద, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు మరియు బీమా రంగాలలో మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి కార్యక్రమం అందించబడుతుందని, దీనికి దరఖాస్తులు అవసరమని తెలిపారు.తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ అనేది మైనారిటీ సంక్షేమ శాఖ కింద పనిచేసే ప్రభుత్వ సంస్థ అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఒక నెల వ్యవధిలో ఉంటుందని, ఇది పూర్తిగా నివాసేతర (నాన్%-%రెసిడెన్సియల్) కార్యక్రమం , ఈ శిక్షణ హైదరాబాద్‌లో మాత్రమే అందించబడుతుందని అన్నారు. జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎస్ రాజేశ్వరి వికారాబాద్ జిల్లాలోని మైనారిటీ కమ్యూనిటీ సభ్యుల (ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్సీలు మరియు బౌద్ధులు) నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ, ఇది భవిష్యత్తును ఉజ్వలం చేయడంలో చాలా సహాయపడే సువర్ణావకాశమని అన్నారు.అర్హత గల అభ్యర్థులు ఈ %+శీశీస్త్రశ్రీవ% ఫారమ్ లింక్ %ష్ట్రజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/శీఱఖ8ఎశీఖూఓ3శజణజషౌ% లేదా వికారాబాద్ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఫారమ్‌ను నింపడం ద్వారా 18.07.2025 నుండి 18.08.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత మరియు వివరాలను వివరిస్తూ శ్రీమతి .ఎస్ రాజేశ్వరి మాట్లాడుతూ, అభ్యర్థి మైనారిటీస్ వర్గానికి చెందినవారై ఉండాలని, అభ్యర్థి ఏదైనా రంగంలో గ్రాడ్యుయేట్/పోస్ట్ గ్రాడ్యుయేట్ అయి ఉండాలని, గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి పూర్తి సమయం గ్రాడ్యుయేషన్ కోర్సులు మాత్రమే ఆమోదయోగ్యమని, దూరవిద్య అభ్యర్థులు అర్హులు కాదని, గ్రాడ్యుయేషన్‌లో కనీసం 50% సగటు ఫలితాలు ఉండాలని, అభ్యర్థి వయస్సు 26 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలి, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల కంటే తక్కువగా ఉండాలని అన్నారు. అర్హత కలిగిన మైనారిటీస్ యువత దరఖాస్తు ఫారమ్‌ను పైన పేర్కొన్న అన్ని సంబంధిత పత్రాలతో పాటు హైదరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్‌కు గాని ,లేదా వికారాబాద్ లోని %×ఱూజ% భవనం (కలెక్టరేట్ కాంప్లెక్స్) లోని రెండవ అంతస్తు రూమ్ నంబర్ (%ం%-16)లో ఉన్న వికారాబాద్ జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయానికి 18/08/2025 లోపు సమర్పించాలని వారు అభ్యర్థించారు. మరిన్ని వివరాలకు అన్ని పనివేళల్లో ఉ. 10.30 నుండి సా. 5.00 గంటల వరకు (7993357103) సంప్రదించలని కోరారు.

# ఈ నెల 20న లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ బోనాలు




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని లోయర్ ట్యాంక్ బండ్ లోని శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో ఈ నెల 20వ తేదీ ఆదివారం బోనాల జాతర మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ గోల్కొండ గౌతమ్ కుమార్ పటేల్, ఆలయ కార్య నిర్వహణ అధికారి సాంబశివరావు తెలిపారు. ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోనాల మహోత్సవాల ఆహ్వాన పత్రాలను వారు ఆవిష్కరించారు.

అనంతరం మాట్లాడుతూ.. జాతర మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతోపాటు దేదీప్యమానమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ భరిత పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరిస్తామని పేర్కొన్నారు. బాల భోగం అనంతరం అమ్మవారి దివ్యదర్శనం జరుగుతుందని తెలిపారు. ఆదివారం రాత్రి 12 గంటలకు అమ్మవారికి ఋషి పూజ జరిపి బలిహరణ తర్వాత ద్వారవందనం చేస్తామని వివరించారు.

21వ తేదీ సోమవారం తెల్లవారుజామున ఐదున్నర గంటలకు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. బాల భోగం తర్వాత అమ్మవారు రక్తాక్షి అలంకరణలో భక్తులకు ప్రత్యేక దర్శనం ఇస్తుందని పేర్కొన్నారు. సాయంత్రం మూడు గంటలకు గంగ తెప్ప ఊరేగింపు జరిపిన అనంతరం హుస్సేన్ సాగర్ లో గంగాదేవికి పూజలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6 గంటలకు గావు అనంతరం కళ్యాణం నిర్వహిస్తామని చెప్పారు. సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించే రంగం కార్యక్రమంలో స్వర్ణలత భవిష్యవాణి వినిపిస్తారని వివరించారు. రాత్రి 8 గంటలకు పోతరాజుల విన్యాసాలు, బద్ది పాలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. బోనాల మహోత్సవాలకు ఆలయానికి వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. భక్తులు బోనాల జాతర మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని కట్ట మైసమ్మ తల్లి కృపాకటాక్షాలు పొందాలని వారు కోరారు.

## కాసాలలో 12వ వార్డులో ఘనంగా బోనాల పండుగ







సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల 12 వార్డులో గురువారం బోనాల పండగ అంగరంగ వైభోగంగా జరుపుకున్నారు.బోనాల పండుగను పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం పూర్ణాభిషేకం పోచమ్మ తల్లి అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండగ సందర్భంగా కాలనీలో అందరూ ఐక్యమత్యంగా ఉంటూ ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. మహిళలు బోనాలు ఊరేగింపుగ పోచమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి అక్కడ అమ్మవారికి బోనం సమర్పించి తమ తమ మొక్కులు తీర్చుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు పిల్లాపాపలతో విరజిల్లాలని పాడి పంటలతో రైతన్నలు చల్లగా ఉండాలని కోరారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోతరాజు విన్యాసాలతో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, వగులగడ్డ శ్రీనివాస్ రెడ్డి, కొన్యాల వెంకటేశం, సతీష్ యాదవ్,మల్లేష్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు ఆశి రెడ్డి, కిష్టారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొన్యాల సతీష్,, సందీప్ రెడ్డి, సన్నీ పక్క రవి, నాయికోటి ప్రభాకర్, పార్ధివ రెడ్డి, నరసింహారెడ్డి, పాతూరు మల్లేశం, సురేష్ రావు, మన్నే మల్లయ్య, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లో రామచంద్ర రావు పర్యటన




సత్యమేవ జయతే న్యూస్ నర్సాపూర్ నూతనంగా ఎన్నికైనటువంటి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ రామచంద్ర రావు గారి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్ పట్టణానికి విచ్చేయనున్నారు నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీగా చౌరస్తా లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టి అదేవిధంగా ర్యాలీగా కొనసాగుతూ కౌడిపల్లి కొల్చారం మండలాల మీదిగా ఏడుపాయల వనదుర్గా మాత ఆలయానికి వెళ్లి దర్శించుకోవడం జరుగుతుంది అనంతరం మెదక్ పట్టణానికి కూడా భారీ ర్యాలీ వెళ్లి సాయి బాలాజీ గార్డెన్ లో నాయకులు మరియు కార్యకర్తలతో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది దీనిపై ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించిన బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శులు %మీాచీ% రెడ్డి గారు శ్రీనివాస్ గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు గారు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ గారు గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ గారు జిల్లా నాయకులు కలిగి నాగరాజు గారు శేఖర్ గారు లోకేష్ గారు రంజిత్ రెడ్డి గారు మధు గారు శ్రీనివాస్ గారు మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్ గారు వీణ గారు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

## సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలా ఆహ్వాన సంఘం జయప్రదం చేయండి.

### బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.



సత్యమేవ జయతే న్యూస్ నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ జిల్లా లో నిర్వహించడం జరుగుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం దేశంలో ఏదైనా ఉందా అంటే అది కేవలం ఒక సీఐటీయూ సంఘామే అనీ గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా సీఐటీయూగా కార్మికుల హక్కులకోసం ఏమి పోరాటాలు నిర్వహించము, ఇంకేనీ నిర్వహించడంలో బలం, బలహీనతలు అన్నీ సమీక్షంచుకొని రాబోయే మూడు సంవత్సరల ప్రణాళిక వేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ మహాసభలు డిసెంబర్ 7,8,9 తేదీలలో నిర్వహించనున్నట్లు, ముందుగా మహాసభలా జయప్రదం కోసం శనివారం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆహ్వాన సంఘం కు ముఖ్య అతిథిగా సీఐటీయూ అల్ ఇండియా కోశాధికారి సాయిబాబా, అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన సుధా భాస్కర్, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి చుక్కరాములు, పాలడుగు భాస్కర్ హాజరువుతున్నారని ఈ సమావేశం మెదక్ పట్టణంలోని బాలాజీ గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం జయప్రదం చేయడానికి జిల్లాలో సీఐటీయూ నాయకత్వం పూర్తిస్థాయిలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

## జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు




సత్యమేవ జయతే- మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల రిజిస్టర్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇద్దరూ సబ్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక బృందం రంగంలో దిగి తనిఖీలు చేపట్టారు. మహబూబ్నగర్ ఏసీబీ డీఎస్పి బాలకృష్ణ మాట్లాడుతూ జడ్చర్ల రిజిస్టర్ కార్యాలయంలో ఏమైనా అవకతవకాలు జరుగుతున్నాయా అనే కోణంలో చేపడుతున్నట్లు తెలిపారు

# పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా అనంతగిరి గుట్ట ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.....





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...

గురువారం వికారాబాద్ జిల్లాలో సభాపతి పర్యటనలో భాగంగా అనంతగిరిగుట్ట పైన అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ పట్టణ పార్క్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, పట్టణ కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో క్రీడా ప్రాంగణం పునః నిర్మాణం, బ్యాట్మెంటన్ కోర్టు ఏర్పాటు నిర్మాణ పనులకు శంకుస్థాపనలతో పాటు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి అధికారులనుద్ధేశించి మాట్లాడుతూ... అనంతగిరి అటవీ ప్రాంతంలో పర్యాటకులకు మంచి అనుభూతి, సంతృప్తిని కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సుదీర్ఘ కాలంగా అవసరానికి వచ్చే నిర్మాణాలతో పాటు సదుపాయాలను నాణ్యతతో పకడ్బందిగా పట్టాలని ఆయన అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆకుపచ్చ తెలంగాణ దిశగా పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కోటి రూపాయల వ్యయం తో చేపట్టే వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ పునఃనిర్మాణ, బ్యాట్మెంటన్ కోర్టు పనులను నాణ్యత లోపము లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆయన ఆదేశించారు.



ఈ సందర్భంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో వాసు చంద్రలతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయాలంటే పదవులే కాదు మంచి మనసు కూడా ఉండాలని మీరందరూ ఈ విషయాన్ని గమనించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్








. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....

వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు మరియు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మహిళా స్వయం సహాయక బృందాలకు మంజూరైన 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ మాఫీ మొత్తాన్ని స్పీకర్ అందజేశారు.

ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎర్పడినప్పటి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పీకర్ తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి సంబురాలలో సందర్భంగా పాల్గొన్న మహిళలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, మనం మహిళలను అత్యంత గౌరవించాలన్నారు.

అదేవిధంగా ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగనీ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని,ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందిరా శక్తి క్యాంటీన్, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయనతెలిపారు.మహిళా సంఘాలకు అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ధైర్యంగా ముందుకు రావాలని ఆయన తెలిపారు. మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని సూచించారు.

మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని, అందుకే ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

రుణ భీమా, ప్రమాద భీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని, గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని, అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా అమలు అవుతుందని ఆయన అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ జరిగిందని ఆయన అన్నారు.ఇందులో భాగంగా మన వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన రెండు వేల 987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల మిత్తీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.

తెలంగాణ ప్రాంతంలో కుటుంబానికి భూమి ఉంటే ఎంత ఆత్మ గౌరవమో అదేవిధంగా రేషన్ కార్డు ఉంటే కూడా ఆ కుటుంబానికి అంతే ఆత్మగౌరవం అని ఆయన అన్నారు.

తెల్ల రేషన్ కార్డులు తీసుకునే వారు పేదలు. రేషన్ కార్డుతో చౌకగా బియ్యం అందితే కుటుంబంతో కడుపు నిండా అన్నం తింటారని, కానీ గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి మనసుతో అర్హులైన వారందరికి రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారని,అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయని, కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలని సన్న బియ్యాన్ని ఇస్తున్నాం అని ఆయన అన్నారు.

గత ప్రభుత్వ ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద భారం వేసిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒక గాడిలో పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళం, పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేది. మీరు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. త్వరలోనే మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సభాపతికి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.

కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సంఘాలకు చెక్కులను, అర్హులైన పేదలకు స్పీకర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, హెల్ప్ డైరెక్టర్ జాన్సన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీవో సభ్యులు

# జడ్చర్ల నియోజకవర్గానికి కొత్తగా 1429 రేషన్ కార్డులు

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



సత్యమేవ జయతే –జడ్చర్ల నియోజకవర్గానికి కొత్తగా 1429 రేషన్ కార్డులు మంజూరు కావడంతో పాటుగా ఇదివరకు కార్డులలో లేని 7943 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డుల్లోకి కొత్తగా చేరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. మరి కొందరు లబ్దిదారులకు చెందిన అప్లికేషన్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, వీటిని పొందడానికి అర్హులైన వారు ఎప్పుడైనా మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవచ్చునని వివరించారు.

జడ్చర్ల రూరల్ మండలం, పట్టణ పరిధిలో కొత్తగా 504 రేషన్ కార్డులను మంజూరు చేయగా వాటితోపాటు 2766 మంది కుటుంబ సభ్యులను కార్డుల్లోకి చేర్చడం జరిగిందని చెప్పారు.

# డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నవీన్ నీకోలస్ స్వాగతం పలికిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం మధ్యాహ్నం కొడంగల్ నియోజకవర్గం లో కడ తరపున జరుగుతున్న విద్యా సంబందిత వివిధ రకాల నూతన కార్యక్రమాలను సమీక్షించడానికి వచ్చిన
డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నవీన్ నీకోలస్ వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు..
అదనపు కలెక్టర్ సుధీర్,
అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి ఉన్నారు...

## మహబూబ్‌నగర్ బైపాస్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

### ఎంపీ అరుణమ్మ కృషికి ఫలితం



సత్యమేవ జయతే– మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్‌నగర్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఎంపీ డీకే అరుణ చేసిన ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ బైపాస్ నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు డీపీఆర్ పనుల టెండర్‌కు అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత మార్చి 19న ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ డీకే అరుణ కలిశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌లో నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బైపాస్ రోడ్డు ఆవశ్యకతను సమగ్రంగా వివరించారు. ఎంపీ అరుణమ్మ ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, బైపాస్‌కు అనుమతులు మంజూరు చేశారు. ఈ నూతన బైపాస్ రోడ్డు బోయపల్లి ఆర్వోబీ నుంచి చిన్నదరపల్లి వైపున త్వరలో నిర్మితం కానుంది.

## టెక్స్ అకాడమీ చేత ఉచిత కంప్యూటర్ కోర్సులు

### కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా :ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ (బి.సి.ఎ, బి.కాం, %డ% బి.బి.ఎ)లోటెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో (బి.సి.ఎ, బి.కాం,%డ% బి.బి.ఎ) విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి (బి.సి.ఎ, బి.కాం,%డ% బి.బి.ఎ) విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ (బి.సి.ఎ, బి.కాం,%డ% బి.బి.ఎ) డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు. ఉచిత స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితం లో ఉన్నతా శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.

ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ (బి.సి.ఎ, బి.కాం, %డ% బి.బి.ఎ) ప్రిన్సిపాల్ సయ్యదా ఖదీజా అఫ్షాన్ గారు మాట్లాడుతూ... ఇలాంటి ఉచిత స్కాలర్‌షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.టెక్స్ అకాడమీ మెహదీపట్నం బ్రాంచ్ మేనేజర్ ఆరతి కుష్వాహ మాట్లాడుతూవిద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలుజిసాధించవచ్చున్నారు.టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ఉచిత స్కాలర్‌షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,ధన్యవాదాలు తెలియ జేసారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని జీవితంలో స్థిర పడాలని తెలిపారు.

కార్యక్రమంలో టెక్స్ అకాడమీ సిబ్బంది రామ్ ఫులారి, ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గారి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా: మెతుకు ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ఒక ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజల పక్షాన ప్రశ్నించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం దారుణం.

ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా..?

ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం?

ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుంది.

# పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సబితా ఆనంద్



సత్యమేవ జయతే వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గేరిగేట్ పల్లి గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి మరియు పోచమ్మ తల్లి దేవాలయాల్లో జరిగిన విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి విఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సబితా ఆనంద్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఓర్నాయనో.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..



అంతర్జాతీయంగా పసిడికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి..

అంతర్జాతీయంగా పసిడికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 18 2025 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,340 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,900 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,060 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 గా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,900 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,490, 22 క్యారెట్ల ధర రూ.91,140 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,900 లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 గా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,23,900 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 లుగా ఉంది.

# గ్రామ రాజకీయాల వైపు యువత చూపు





ఆదిలాబాద్ జిల్లా జులై 17 (సత్యమేవ జయతే న్యూస్) తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి ప్రారంభమైంది. స్థానిక పోరుకు సంబంధించి ఒక్కో అడుగు ముందుకు పడుతుంది. తాజాగా ఎన్నికలు నిర్వహించే వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయడంతో క్షేత్రస్థాయిలో రాజకీయం వేడెక్కుతోంది. రాష్ట్రంలో 566 జడ్పీటీసీ స్థానాలు, 5773 ఎంపీటీసీ స్థానాలు, 12,778 గ్రామ పంచాయతీలు, 1,12694 వార్డులు ఉన్నట్లు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులను జారీచేసింది. స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పంచాయతీ రాజ్ చట్టం-2018 లోని సెక్షన్ 285(ఏ) లో సవరణ చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం ఇప్పటికే ఆర్డినెన్స్ ముసాయిదాను పంపింది. గవర్నర్ దగ్గరి నుండి ఆర్డినెన్స్ రావడమే తరువాయి అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియలో ముందుకెళుతుంది. ఎన్నికల నిర్వహణకై ప్రభుత్వ అడుగులకు తగ్గట్టుగానే ఎన్నికల రంగంలోకి దిగి తమ అదృష్టంను పరీక్షించుకునేందుకు స్థానిక నాయకులు, ఔత్సాహికులు, ముఖ్యంగా యువత సిద్ధమవుతున్నారు. ఎవరికివారు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు దీంతో గ్రామాల్లో రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఇన్నాళ్లు ప్రజలతో అంటి ముట్టనట్లు ఉన్నవారు సైతం ఒక్కసారిగా గ్రామాల్లో కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా వాళ్ళ దగ్గరకే వెళ్లి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. గ్రామంలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తూ వారి ఆశీస్సులను పొందే ప్రయత్నాలు చేస్తున్నారు. తాము గెలిస్తే గ్రామాభివృద్ధికి చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ వారినుండి మద్దతును కూడగట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇన్ని రోజులు ఏ పార్టీలో సభ్యత్వం లేని వారు కూడా ఆయా పార్టీల మద్దతును పొందేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

గ్రామ రాజకీయల వైపు యువత చూపు

ఒక్కప్పుడు రాజకీయాలంటే ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు కనిపిస్తోంది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకనో, సమాజంలో ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫ్యాన్స్ పాలోయింగో, రాజకీయాల్లో ఉంటే ఏదైనా సాధించవచ్చనే నమ్మకంతో కొందరు, డబ్బు సంపాదనతో పాటు సమాజంలో పరపతి పెరుగుతుందని మరికొందరు, భ్రష్టు పట్టిన రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించాలని మరి కొంతమంది యువత రాజకీయలవైపు ఆకర్షితులవుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీ పదవులను అధిష్టించిన వారిలో చాలా మంది స్థానిక సంస్థల నుండే తమ రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టినవారే కావడం కూడా యువత స్థానిక సంస్థల ఎన్నికల వైపు చూడడానికి కారణంగా చెప్పవచ్చు. గ్రామంలో, మండలంలో తమ పట్టును పెంచుకుంటే ఏ రాజకీయ పార్టీలోనైనా నేతగా ఎదిగే ఆస్కారం ఉండటంతో మొదట స్థానిక పదవుల్లో నెగ్గేందుకు చాలా మంది యువత గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా సర్పంచ్ పదవిపై దృష్టి పెడుతున్నారు. లక్షలు ఖర్చైన అయిన పర్వాలేదు కానీ టార్గెట్ సర్పంచ్ గిరి మిస్ కావద్దనే పట్టుదలతో రాజకీయ అరంగేట్రం చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో పలు పేర్లతో సొసైటీ లను ఏర్పాటు చేసుకొని సామాజిక కార్యక్రమాలను చేపడుతూ తాము సొంతంగా క్రియేట్ చేసుకున్న సోషల్ మీడియా గ్రూప్ ల్లో వాటిని తెగ వైరల్ చేసుకుంటున్నారు. ఈసారి పెద్ద సంఖ్యలో యువత రాజకీయలవైపు ఆసక్తి చూపుతుండడం శుభ పరిణామమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ఈసారి గట్టి పోటీ తప్పదా

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో దాదాపు ప్రతి చోట గట్టి పోటీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో పోటీ చేసేందుకు ఆశావహులు ముందుకు రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైనా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లకు స్థానిక పోరు తలనొప్పిగా మారేలా ఉందనే భావన ఆయా పార్టీల నేతల్లో నెలకొంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం , బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటంతో అంతట త్రిముఖ పోరు తప్పదనే భావన సర్వత్రా వినబడుతుంది. ఇప్పటికే పలువురు ఆశావహులు ఆయా పార్టీల పెద్దలను కలుస్తూ తాను సర్పంచ్ ఎన్నికలలో పోటి చేస్తున్నాని పార్టీ మద్దతు తనకే లభించేలా చూడాలని కోరుతున్నారు.

# ఆల్ అవుట్'ను సాకెట్‌లో ప్లగ్ చేసి ఉంచుతారా? ఎంత విద్యుత్ వినియోగిస్తుందో తెలుసా?

ఆల్ అవుట్'ను సాకెట్‌లో ప్లగ్ చేసి ఉంచుతారా? ఎంత విద్యుత్ వినియోగిస్తుందో తెలుసా?
%వీశీంనబఱశీ =వజూవశ్రీశ్రీవత్%: గుడ్ నైట్, ఆల్ అవుట్ వంటి దోమల వికర్షక యంత్రాలలో చిన్న హీటర్ ఉంటుంది. ఈ హీటర్ ద్రవ పాత్రను వేడి చేస్తుంది. ఇది ద్రవాన్ని వాయువుగా మార్చి దోమలను చంపుతుంది. ఇప్పుడు దీనికి హీటర్ ఉన్నందున మీకు..
దోమలను తరిమికొట్టడానికి ప్రజలు విద్యుత్ యంత్రాలను ఉపయోగించడం తరచుగా కనిపిస్తుంది. అలాగే ఆ తర్వాత కూడా వాటిని సాకెట్‌లో ప్లగ్ చేసి ఉంచుతారు. ఇంత చిన్న యంత్రానికి ఎక్కువ విద్యుత్ ఖర్చు ఉండదని వారు భావిస్తారు. కానీ వాస్తవం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. మీరు కూడా అలాగే ఆలోచిస్తే, ఇప్పుడు మీ ఆలోచనను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే ఈ అలవాటు ప్రతి సంవత్సరం మీ జేబుపై ప్రభావం పడుతుందని గుర్తించుకోండి.
యంత్రాలకు చిన్న హీటర్:
గుడ్ నైట్, ఆల్ అవుట్ వంటి దోమల వికర్షక యంత్రాలలో చిన్న హీటర్ ఉంటుంది. ఈ హీటర్ ద్రవ పాత్రను వేడి చేస్తుంది. ఇది ద్రవాన్ని వాయువుగా మార్చి దోమలను చంపుతుంది. ఇప్పుడు దీనికి హీటర్ ఉన్నందున మీకు తెలియకపోయినా అది ఎల్లప్పుడూ విద్యుత్తును వినియోగిస్తూనే ఉంటుంది.

5 నుండి 7 వాట్ల విద్యుత్తు వినియోగం:

సాధారణంగా ఈ పరికరం 5 నుండి 7 వాట్ల విద్యుత్తును



వినియోగిస్తుంది. దీనిని 24 గంటలు నిరంతరం సాకెట్‌కు కనెక్ట్ చేస్తే, అది ప్రతిరోజూ దాదాపు 0.12 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తుంది. అంటే ఒక నెలలో దాదాపు 3.6 యూనిట్ల విద్యుత్తు, ఒక సంవత్సరంలో దాదాపు 43.8 యూనిట్ల విద్యుత్తు వినియోగమవుతుంది. ఇప్పుడు ఒక యూనిట్ సగటు ధర రూ.5గా పరిగణిస్తే అప్పుడు ఒక యంత్రం మాత్రమే సంవత్సరానికి రూ.219 విలువైన విద్యుత్తును వినియోగిస్తుంది.
మరోవైపు ఇంట్లో అలాంటి రెండు యంత్రాలు ఉంటే, వార్షిక వ్యయం రూ. 438కు పెరుగుతుంది. చాలా ఇళ్లలో అలాంటి మూడు లేదా నాలుగు యంత్రాలు అమర్చబడి ఉంటాయి. ఇది ఈ ఖర్చును మరింత పెంచుతుంది. సాధారణంగా కనిపించే ఇటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, నిరంతర ఉపయోగంలో విద్యుత్ వినియోగాన్ని పెంచుతాయి. అందుకే వాటిని తెలివిగా ఉపయోగించడం, అలవాటులో నిర్లక్ష్యంగా మారకుండా ఉండటం తెలివైన పని. మరోవైపు, కొంచెం జాగ్రత్తతో మీరు ఏటా వందల రూపాయలు ఆదా చేయవచ్చు.

# లోన్ కట్టినా మీ సిబిల్ స్కోర్ అప్‌డేట్ కాలేదా..? అయితే ఇలా చేయండి..

ప్రస్తుతం ఏ లోన్ కావాలన్నా మంచి సిబిల్ స్కోర్ తప్పనిసరి. క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉంటే లోన్లు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావు. కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఇచ్చినా ఎక్కువ వడ్డీని వసూల్ చేస్తాయి. అయితే ఒక్కోసారి లోన్ మొత్తం కట్టాక కూడా సిబిల్ అప్‌డేట్ కాదు. అలాంటప్పుడు ఏం చేయాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..
%ఈ రోజుల్లో డబ్బు అవసరమైనప్పుడల్లా టక్కున గుర్తొచ్చేది లోన్స్. బ్యాంకులు, వివిధ ఫైనాన్స్ సంస్థల నుంచి లోన్స్ తీసుకోవడం చాలా మందికి అలవాటుగా మారింది. లోన్ తీసుకున్నాక దాన్ని కట్టకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ఈ లోన్లలో ప్రధాన పాత్ర పోషించేది సిబిల్ స్కోర్. సిబిల్ సరిగ్గా లేకపోతే లోన్స్ రావు. మరికొన్ని సంస్థలు లోన్స్ ఇచ్చినా అధిక వడ్డీని వసూల్ చేస్తాయి. అందుకే సిబిల్ స్కోర్ తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇక లోన్ మొత్తం చెల్లించినప్పుడు చాలా రిలీఫ్ అనిపిస్తుంది. లోన్ సకాలంలో చెల్లిస్తే ఎన్నో




ప్రయోజనాలు ఉంటాయి. క్రెడిట్ స్కోరు సహజంగా పెరుగుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ కూడా బాగుంటుంది. లోన్స్ విషయంలో మీరు క్రమశిక్షణతో ఉన్నారని బ్యాంకులు తెలుసుకుంటాయి. అయితే కొన్నిసార్లు లోన్స్ చెల్లించాక కూడా సిబిల్ స్కోర్ అప్‌డేట్ కాదు. దీంతో కొందరికి ఏం చేయాలో తెలియదు. ఇటువంటి సమయంలో ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..మీరు రుణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత, బ్యాంకులు ఆ సమాచారాన్ని క్రెడిట్ బ్యూరోలకు తెలియజేస్తాయి. అది జరగడానికి 30-60 రోజులు పట్టొచ్చు. అందువల్ల మీరు రుణాన్ని చెల్లించిన వెంటనే సిబిల్ స్కోర్ చెక్ చేస్తే మీ రుణం ఇంకా యాక్టివ్‌లోనే ఉంటుంది. రుణాన్ని చెల్లించిన రెండు నెలల తర్వాత క్రెడిట్ స్కోరు చెక్ చేసుకోవాలి. అప్పటికీ అప్‌డేట్ కాకపోతే బ్యాంకు, క్రెడిట్ బ్యూరోను సంప్రదించవచ్చు.
ముందుగా బ్యాంక్ నుండి లోన్ క్లోజర్ డాక్యుమెంట్స్ తీసుకోవాలి. బ్యాంకులు మీరు రుణం చెల్లించినట్లు ఒక సర్టిఫికేట్ జారీ చేస్తాయి. దాంట్లో లోన్ తీరినట్లు డీటెయిల్స్ కరెక్ట్‌గా ఉన్నాయో చెక్ చేసుకోవాలి. ఆ తర్వాత సిబిల్ వంటి క్రెడిట్ బ్యూరోల వెబ్‌సైట్‌కి వెళ్లి వివాద పరిష్కార పోర్టల్‌లో మీ సమస్యను ఫైల్ చేయాలి. దానికి సంబంధిత ఆధారాలను సమర్పించాలి. దాంతో క్రెడిట్ బ్యూరోలు 7 నుండి 21 రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తాయి. అప్పుడు మీ సిబిల్ స్కోర్ చెక్ చేసుకుంటే అప్ డేట్ అవుతుంది.
మీరు రుణం లేదా క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాంకులు క్రెడిట్ స్కోరు, క్రెడిట్ హిస్టరీని చెక్ చేస్తాయి. ఈ స్కోరు 300 నుండి 900 పాయింట్ల పరిధిలో ఉంటుంది. స్కోరు 800 పాయింట్ల కంటే ఎక్కువగా ఉంటే బ్యాంకులు మీకు లోన్, క్రెడిట్ కార్డులు ఈజీగా ఇచ్చేస్తాయి. ప్రీమియం కార్డులను కూడా పొందవచ్చు. అదే సిబిల్ స్కోర్ 700 కంటే తక్కువగా ఉంటే లోన్స్ ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావు. కొన్ని ప్రైవేట్ బ్యాంకులు లోన్ ఇచ్చినా.. అధిక వడ్డీని వసూల్ చేస్తాయి. అందుకే సిబిల్ స్కోర్ తగ్గకుండా చూసుకోవాలి.